




# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 182, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 సోమవారం - 23 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-

## భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయి.. ఆ తర్వాత..: ఇస్రో చీఫ్ సోమనాథ్

ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు



2లో

## ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా 'అతిషి' ప్రమాణ స్వీకారం

కార్యకర్త నుంచి సీఎం పదవి వరకు.. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి 'అతిషి' ప్రస్థానం..



## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్పందించిన రాహుల్ గాంధీ.. ఏమన్నారంటే?

తిరుమల : తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ లో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యి వాడినట్టు వచ్చిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయని ఎక్స్‌వేదిక ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు. లార్డ్ బాలాజీ భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది భక్తులకు ఆరాధ్యమైన దేవుడని అన్నారు. ఘటన జరుగడం ప్రతి భక్తుడిని కలవరపాటుకు గురి చేస్తుందని, ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి



ఏచూరి పొందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..

కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత సీతారాం ఏచూరి

మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది..

2లో

ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి

# ఏచూరి స్ఫూర్తితో జమిలి ఎన్నికలపై పోరాడాలి

- దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది
- జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు
- జమిలి ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం
- జమిలి ఎన్నికలతో అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.



2లో

హైదరాబాద్: ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. సీతారాం ఏచూరి పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం..

## ఈనెల 28న రాష్ట్రానికి రాష్ట్రపతి..



హైదరాబాద్: ఈ నెల 28న తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రపతి రాష్ట్రంలో ఒకరోజు పర్యటన సందర్భంగా ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారని తెలిపారు. సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారని తెలిపారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని నియమించాలని తెలిపారు. అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో నియమించాలని అటవీ శాఖను ఆదేశించారు. సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

## తిరుపతి లడ్డు ప్రసాదం వివాదం ఎఫెక్ట్ ప్రసాదం నాణ్యతపై రాజస్థాన్ ప్రభుత్వం ప్రత్యేక క్యాంపెయిన్




2లో


- తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ
- రాష్ట్రంలోని ఆలయాల్లో ప్రసాదాన్ని పరీక్షించాలని రాజస్థాన్ నిర్ణయం
- ఎన్‌డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్‌లో ఇటీవల లడ్డు శాంపిల్స్ పరీక్ష



# శ్రీవారి లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటి




- తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి?
- శ్రీవారి లడ్డూ వివాదంపై చంద్రబాబు సీరియస్ వ్యాఖ్యలు
- మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష
- సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోకు ఆదేశం



అమరావతి: మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ వ్యవహారంపై స్పందించారు. తిరుమల శ్రీవారికి నైవేద్యం పెట్టే పరమ పవిత్రమైన లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని చంద్రబాబు ప్రశ్నించారు. తిరుమల ఆలయం సెట్టింగ్ ను ఇంట్లో వేసుకున్న వారిని ఏమనాలి? అంటూ ఎత్తిపొడిచారు. ఆచారాలను, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలపై దృష్టి సారించామని.. మిగతా..2లో

## రాష్ట్రంలో కన్సల్టెంట్ ఫోరమ్ ఏర్పాటు

మా సీఎం పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు



అమరావతి: రాష్ట్రంలో కన్సల్టెంట్ ఫోరమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.. దీనిపై వారం రోజుల్లో జీఓ ఇస్తాం అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్. ఎన్ని ప్రభుత్వాలు మారినా గవర్నెన్స్ అనేది మారకూడదు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయంతో పిపిఏ ల విషయంలో దెబ్బతిన్నాం. అయితే ఇప్పుడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ధ్యేయం అని లోకేష్ పేర్కొన్నారు. అలాగే ఏపీలో పెట్టుబడులు పెడితే ఇన్సెంటివ్స్ ఇస్తాం.. గతంలో పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఇన్సెంటివ్స్ ఇస్తాం. ఒక యువ ఐఏఎస్ ను ఈడీబీ సీఈఓగా పెట్టాం అని లోకేష్ అన్నారు. అలాగే గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చగా మారిన తిరుపతి అంశంపై స్పందించిన లోకేష్.. గత ప్రభుత్వం లాగా సీక్రెట్ జీఓ లు మేం ఇవ్వడం లేదు. మా సీఎం చంద్రబాబు పరదాలు కట్టుకు తిరిగే సీఎం కాదు అన్నారు. అలాగే నేను ఛాలెంజ్ చేసి తిరుపతిలో 24 గంటలు ఉన్నా.. కానీ ఎందుకు వచ్చి నన్ను ఛాలెంజ్ చేయలేదు అని లోకేష్ అన్నారు.

# బాబూ.. నీ జీవితంలో ఆరోపణలే తప్ప నిరూపణలుండవు

- తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు.
- విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు
- దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు.
- బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు.
- రాష్ట్రంలో విగ్రహాలు ధ్వంసం చేసి మాపై నిందలు ఎందుకు వేశావు.
- పవిత్రమైన ప్రసాదం లడ్డు మీద ఎందుకు విష ప్రచారం చేసావు.



ఢిల్లీ: చంద్రబాబు.. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. అలాగే, చంద్రబాబు నిజంగా నిఖార్సయిన నాయకుడే అయితే తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో బాబుకు కొన్ని ప్రశ్నలు సంధించారు. ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'వైజాగ్ ఎంపీ భరత్, మంత్రి నారా లోకేష్.. తోడల్లుళ్ల కుమ్మక్కై రాజకీయ కక్షతో భీమిలిలో మా ప్రైవేట్ స్థలంలో మళ్లీ రెండోసారి ప్రహరీ పగలగొట్టడం మిగతా..2లో

## హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి అవశేషాల తొలగింపు..



క్రేన్‌లోని 142 అడుగుల జాక్‌ను 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఎత్తడానికి ఉపయోగం

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖైరతాబాద్ వినాయకుడి ఉక్కు మాత్రలను తీసే పనులు

హుస్సేన్ సాగర్‌లో పేరుకు పోయిన మురికిని బయటకు తీసేందుకు సన్నాహాలు

## ఆ మూడు కుటుంబాల పాలన అంతమే ఈ ఎన్నికలు

- ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్ముకశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయి
- వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు



శ్రీనగర్: జమ్మూకశ్మీర్ ఎన్నికలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు రాహుల్ గాంధీ, మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్ముకశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. ఈ మేరకు జమ్ముకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో శనివారం కేంద్రమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మిగతా..2లో

## హుస్సేన్ సాగర్ నుంచి ఖైరతాబాద్ గణపతి
# అవశేషాల తొలగింపు..

హైదరాబాద్: హుస్సేన్ సాగర్ నుంచి అవశేషాల తొలగింపులో భాగంగా మహా గణనాథుడి ఉక్కు మాతృకలను సిబ్బంది బయటకు వెలికితీశారు. గణనాథుడి ఉక్కు మాతృకలను బయటకు తీశారు. ఈ నెల 17న హుస్సేన్ సాగర్ లో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం జరిగిన సంగతి తెలిసిందే. 11 రోజుల పాటు లక్షలాది మందిని ఆశీర్వదించిన 70 అడుగుల విఘ్నేశ్వరుడు మంగళవారం పూర్తిగా నిమజ్జనం అయ్యారు. మహా గణపతి శోభాయాత్ర ఈ నెల 17న ఉదయం 6.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు ముగిసింది. మహాగణపతిని ట్రైలర్‌పైకి ఎక్కించేందుకు హైడ్రాలిక్ క్రూయిజ్ క్రేన్‌ను ఉపయోగించారు. ఈ క్రేన్‌లోని 142 అడుగుల జాక్‌ను 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఎత్తడానికి ఉపయోగించారు. కాగా, మహాగణపతి హుండీ ద్వారా రూ.75 లక్షల ఆదాయం సమకూరినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖైరతాబాద్ వినాయకుడి ఉక్కు మాతృకలను తీసే పనులు జరుగుతాయని క్రేన్ ఆపరేటర్ అన్వర్ పేర్కొన్నారు. నిమర్జనం ఐన మూడురోజుల తర్వత ఖైరతాబాద్ బడా గణేష్ ను క్రేన్ సహాయంతో బయటకు తీశారు. అనంతరం హుస్సేన్ సాగర్‌లో పేరుకు పోయిన మురికిని బయటకు తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు అధికారులు. నిమజ్జనం తరువాత మట్టి, చెత్త, పూలను తొంగించే పనిలో నిమగ్నమయ్యారు. తీసిన చెత్తను డంప్ లకు తీసుకుని వెళుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 20 మందికి పైగా ఈ ఉక్కును తొలగించేందుకు ఉంటారు. రవి క్రేన్ నుంచి ఈ చెత్తను బయటకు తీస్తామని పేర్కొన్నారు. 2007 నుంచి ఈ రవి క్రేన్ ద్వారానే వినాయక నిమజ్జనానికి, ఆ తరువాత చెత్తను తీసేందుకు కూడ వాడతారని పేర్కొన్నారు.

## భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయి.. ఆ తర్వాత..: ఇస్రో చీఫ్ సోమనాథ్

ఢిల్లీ: భారత్ సొంతంగా నిర్మించనున్న అంతరిక్ష కేంద్రాన్ని మొదట రోబోట్లు ఆపరేట్ చేస్తాయని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఇండియా స్పేస్ స్టేషన్‌కు "భారతీయ అంతరిక్ష కేంద్రం"గా పేరు పెట్టనున్నారు. 2035 నాటికి దీన్ని ప్రారంభించాలని భారత్ భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై ఇటీవలే ప్రతిపాదనను ఆమోదించింది. ఇందుకు సంబంధించిన డిజైన్ మాడ్యూల్స్‌కు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ప్రస్తుతం ఇస్రో ఎదురుచూస్తోంది. తమ వద్ద అందుబాటులో ఉన్న ప్రయోగ సామర్థ్యాలతో ఇస్రో అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దీని గురించి సోమనాథ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని" మరింత రోబోటిక్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే, ప్రస్తుతం ఎంతో పనిని రోబోట్లే చేస్తున్నాయని చెప్పారు. మైక్రోగ్రావిటీతో ఉండే ప్రత్యేకమైన పర్యావరణంలో నిర్మించే అంతరిక్ష కేంద్రానికి ప్రయోగ పరికరాలను పంపించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి దశలో రోబోటిక్స్‌నే పంపుతామని, ఆ తర్వాత వ్యోమగాములతో సాధారణ మిషన్ ఉంటుందని చెప్పారు. మరోవైపు, 2028 నాటికి వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను పూర్తి చేయాలని భారత్ భావిస్తోంది. ఇప్పటికే భారత్ మార్స్ ఆర్బిటర్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. అయితే, శుక్రగ్రహం పరిస్థితులు భిన్నంగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు అక్కడ ఇతర గ్రహాల కంటే వాతావరణ పీడనం అధికంగా ఉంటుందని అన్నారు. శుక్రుడి చుట్టూ చుట్టూ దట్టమైన మేఘాలు ఉంటాయని తెలిపారు. దీంతో కక్ష్య చుట్టూ ఉపగ్రహాన్ని పెట్టి అక్కడి వాతావరణ పరిస్థితులపై అధ్యయనం చేసి, గణాంకాలను రాబట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కాగా, సునితా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన అంశంపై సోమనాథ్ స్పందిస్తూ.. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యవహారం భారత గగన్‌యాన్ ప్రణాళికలపై ఎలాంటి ప్రభావమూ చూపలేదని స్పష్టం చేశారు.

## ఆ మూడు కుటుంబాల పాలన
# అంతమే ఈ ఎన్నికలు

మొదటి పేజి తరువాయి

ఆయన ప్రసంగిస్తూ.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూలో మూడు కుటుంబాలు (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా)హింసను ప్రేరేపించాయని, కాబట్టి ఆ మూడు పార్టీల (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. '1947 నుంచి పాకిస్థాన్‌తో జరిగిన ప్రతి యుద్ధంలోనూ జమ్ము సైనికులు భారత్‌కు రక్షణగా నిలిచారు. సరిహద్దుల్లో ధైర్యసాహాలు ప్రదర్శించి బుల్లెట్లను ఎదుర్కొన్నారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అంతం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం యువతకు రాళ్లు, తుపాకులు బదులు పెన్నులు, ల్యాప్‌టాప్‌లు ఇచ్చింది. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటు చేస్తాం. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓబీసీలు, వెనుకబడిన తరగతులు, గుజ్జర్ బకర్వాల్‌లు, పహారీలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆ బిల్లును నేను పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు ఫరూక్ అబ్దుల్లా పార్టీ దానిని వ్యతిరేకించి ఇక్కడి గుజ్జర్ సోదరులను రెచ్చగొట్టడం చేశారు. అప్పుడు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చాను. గుజ్జర్-బకర్వాల్ సోదరుల రిజర్వేషన్లను తగ్గించకుండా కొండ ప్రాంత ప్రజలకు.. ఆ హామీని నెరవేర్చాం'అని పేర్కొన్నారు. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడి కానున్నాయి.

## బాబూ.. నీ జీవితంలో ఆరోపణలే తప్ప
# నిరూపణలుండవు

మొదటి పేజి తరువాయి

పిల్లచేష్టలుగా భావిస్తున్నా!. నారా చంద్రబాబు నాయుడు నివసిస్తున్న కృష్ణానది కరకట్టపై ఉన్న అక్రమ కొంపను ఆ చట్టం, ఆ నిబంధనల ప్రకారమే కూల్చమని పలుసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. బుద్ధిహీనత వల్ల మీరు అది చెయ్యలేరు.

నారా చంద్రబాబు నాయుడు నిఖార్సయిన నాయకుడైతే క్రింది ప్రశ్నలకు జవాబు ఇవ్వాలి!

తిరుమల వెయ్యికాళ్ల మండపం ఎందుకు కూల్చావు. విజయవాడలో 50కు పైగా గుళ్ళు ఎందుకు కూల్చావు. దుర్గమ్మ గుడిలో క్షుద్ర పూజలు ఎందుకు చేసావు. బూట్లు వేసుకుని ఎందుకు పూజలు చేస్తావు. రాష్ట్రంలో విగ్రహాలు ధ్వసం చేసి మాపై నిందలు ఎందుకు వేశావు. పవిత్రమైన ప్రసాదం లడ్డు మీద ఎందుకు విషప్రచారం చేసావు. నీలాంటి దుర్మార్గుడిని బహిష్కరిస్తే గానీ సమాజం బాగుపడదు. ప్రసాదం స్వీకరించే ప్రతి భక్తుడు నిన్ను చీ కొడుతున్నాడు. ప్రసాదంలో ఏ కల్తీ లేదు, కల్తీ అంతా నీ బుర్ర, మనసు నీ చరిత్ర, నీ మానసిక రుగ్మత. ఆరోపణలే తప్ప నీ జీవితం లో నిరూపణలు వుండవు. బట్ట కాల్చి ముఖానవేసి ప్రత్యర్థిని తుడుచుకో అంటావు. నీ అధికారం నీ డబ్బు సంపాదన కోసమే తప్ప ప్రజలకోసం మాత్రం కాదు. ఆ డబ్బుతో వ్యవస్థలను మానేజ్ చేస్తావు. విలువలకు ఎన్నడో వలువలు ఊడ్చిన నువ్వు ఒక మనిషివేనా! దేవదేవుడు నిన్ను ఎప్పటికి క్షమించడు. కలియుగంలో నీ అంత పాపం ఎవరూ చేసి ఉండరు. నీ ప్రవర్తనతో రావణాసురుడు, కంసుడు, కీచకుడు సిగ్గుపడేలా చేశావు. నీలాంటి వ్యక్తి పాలకుడు కావడం తెలుగు జాతి దురదృష్టం' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యం

విజయవాడ: విజయవాడలో సీఐఐ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే తమ లక్ష్యమని చెప్పారు. ఇందు కోసం భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయన్నారు. వేగంగా అనుమతులు, యూనిట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తోందని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక నెల రోజుల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే పెట్టుబడుల కోసం మీ వద్దకే మేం వస్తామనీ.. నైపుణ్యం ఉన్న మానవ వనరులు కూడా ఏపీలో సిద్ధంగా ఉన్నట్లు సీఐఐ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అయితే.. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో శాశ్వతంగా ఎకో సిస్టం ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అప్పుడే పెట్టుబడులు కూడా సుస్థిరంగా వస్తాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంప్రదాయేతర విద్యుత్ పీపీఏలు రద్దు అయ్యాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఇది ఏపీకే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

## పూరి జగన్నాథ్ రత్నభండార్‌లో రెండో సర్వే షురూ..



పూరి: ఒడిశాలోని పూరిలో ఉన్న జగన్నాథ ఆలయ రత్నభండార్ ను మళ్లీ తెరిచారు. రెండోసారి టెక్నికల్ సర్వే నిర్వహిస్తున్నారు. పురావాస్తు శాఖ ఆధ్వర్యంలో రత్నభండార్‌ను ఓపెన్ చేశారు. ఆలయంలో దర్శనాలు నిలిపివేసినట్లు శ్రీ జగన్నాథ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొన్నది. మూడు రోజులు పాటు రత్నభండార్‌లో ఉన్న సంపద కోసం అన్వేషించనున్నారు. సర్వే సమయంలో ఆలయ ప్రధాన గేట్లను మూసివేయనున్నట్లు ఎస్జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాండే తెలిపారు. భక్తులు సహకరించాలని ఆయన తన విజ్ఞాపనలో కోరారు. రత్నభండార్ ఇన్వెంటరీ కమిటీ ఛైర్మెన్ జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కూడా సర్వేలో పాల్గొన్నారు. సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే జరుగుతుందని, ఒకవేళ రత్నభండార్‌లో ఏదైనా రహస్య చాంబర్ కానీ, టన్నెల్ కానీ ఉందో అన్న కోణంలో సర్వే జరగనున్నట్లు చెప్పారు. దీని కోసం అత్యాధునిక రేడార్‌ను కూడా తీసుకువచ్చారు. సెప్టెంబర్ 18వ తేదీన తొలి సర్వే జరిగింది. దాంట్లో 17 మంది సభ్యులు ఉన్న ఏఎస్ఐ బృందం.. ప్రాథమిక ఇన్‌స్పెక్షన్ చేపట్టింది. హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్, ఎన్జీఆర్ఐలకు చెందిన నిపుణులు ఆ బృందంలో ఉన్నారు.

## తిరుపతి లడ్డు ప్రసాదం వివాదం ఎఫెక్ట్‌ప్రసాదం నాణ్యతపై రాజస్థాన్ ప్రభుత్వం ప్రత్యేక క్యాంపెయిన్




తిరుపతి: తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని ఆలయాల్లో సమర్పించే భోగం, ప్రసాదం నాణ్యతను పరీక్షించాలని ఫుడ్ సేఫ్టీ విభాగం సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి 26 వరకు రాష్ట్రంలోని అన్ని ఆలయాలను తనిఖీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రసాదం నమూనాలు సేకరించి పరీక్షలకు పంపనుంది. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఇందుకోసం ప్రత్యేకంగా 'శుద్ధ్ ఆహార్, మిలీవత్ పర్ వార్' అనే ప్రచారం ప్రారంభించింది. ఇందులో భాగంగా రోజూ ప్రసాదం తయారుచేసే పెద్దపెద్ద ఆలయాల్లోనూ విచారణ జరపనున్నట్టు ఆహార భద్రత విభాగాపు అదనపు కమిషనర్ పంకజ్ ఓఝా తెలిపారు. ఇందులో భాగంగా ప్రసాదానికి ఉపయోగించే వివిధ పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తారు. రాష్ట్రంలో 54 ఆలయాలు ఇప్పటి వరకు భోగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ప్రసాదం నాణ్యతను పరీక్షించడంతోపాటు పరిశుభ్రతను కూడా పరీక్షిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు.

తిరుమల లడ్డు వివాదం.. కీలక నిర్ణయం తీసుకున్న టీటీడీ

తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. నెయ్యిని తమ వద్దే పరీక్షించేలా ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. తాజా వివాదం నేపథ్యంలో ప్రముఖ సంస్థ సరఫరా చేసిన నెయ్యిని ఇటీవల నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు.. సెంటర్ ఫర్ అనలసిస్ అండ్ లెర్నింగ్ లైవ్ స్టాక్ అండ్ ఫుడ్ (ఎన్‌డీడీబీ సీఏఎల్ఎఫ్) ల్యాబ్‌కు పంపింది. ఈ సందర్భంగా వారితో ఒప్పందం చేసుకున్నట్టు తెలిసింది. నెయ్యిలో నాణ్యతను పరీక్షించే రూ. 75 లక్షల విలువైన పరికరాలు ఇచ్చేందుకు ఎన్‌డీడీబీ సిద్ధమైంది. వీటిని దిగుమతి చేసుకున్న అనంతరం టీటీడీ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది డిసెంబర్‌లోపు తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. 2015-16లో తిరుమలలో ల్యాబ్ ఏర్పాటు చేసినప్పటికీ దానిని పట్టించుకునేవారు లేకపోవడంతో అది కాస్తా మరుగున పడింది. రిటైర్డ్ ఉద్యోగి ఒకరు నాణ్యత పరీక్షలు చేస్తున్నట్టు చెబుతున్నప్పటికీ దానిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.

# ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రిగా 'అతిషి' ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : ఆప్ నాయకురాలు ఆతిశీ.. ఢిల్లీ ఎనిమిదో సీఎంగా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాజ్ నివాస్‌లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా.. ఆతిశీ చేత ప్రమాణం చేయించారు. ఆతిశీతో పాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలు తాను నిజాయితీపరుడినని సర్టిఫికెట్ ఇచ్చేవరకూ సీఎం పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు. ఈ మేరకు కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రివర్గ సహచరులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలుసుకున్న కేజ్రీవాల్ తన రాజీనామా పత్రాన్ని అందించారు. కేజ్రీవాల్ స్థానంలో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు ఆతిశీని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

మూడో మహిళా సీఎం

'ఢిల్లీ సీఎంగా అతిపెద్ద బాధ్యతను తనపై మోపిన 'గురువు' కేజ్రీవాల్‌కు ధన్యవాదాలు' అని ఆప్ నాయకురాలు ఆతిశీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ మార్గదర్శకత్వంలో పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌కు చెందిన షీలాదీక్షిత్, బీజేపీకి చెందిన సుష్మా స్వరాజ్ తరువాత ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా ఆతిశీ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం దేశంలో మమతా బెనర్జీ ఒక్కరే మహిళా సీఎం కాగా, రెండో సీఎంగా ఆతిశీ నిలవనున్నారు. ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టనున్న అతి పిన్న వయస్కురాలు (43)గా కూడా ఆతిశీ నిలవనున్నారు.

పంజాబీ రాజ్‌పుత్ కుటుంబం నుంచి అతిషి

పంజాబీ రాజ్‌పుత్ కుటుంబం నుంచి వచ్చిన అతిషి.. జూన్ 8, 1981న జన్మించారు. ఆమె తండ్రి విజయ్ సింగ్ ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. న్యూ ఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత.. అతిషి సెయింట్ స్టీఫెన్ కళాశాల నుంచి పట్టభద్రురాలయ్యారు. ఆ తర్వాత ఆమె చెవెనింగ్ స్కాలర్‌షిప్‌పై పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడానికి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. అతిషి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి రోడ్స్ స్కాలర్‌గా విద్యా పరిశోధనలో రెండవ మాస్టర్స్ డిగ్రీని కూడా పొందారు.

సామాజిక కార్యకర్తగా ప్రస్థానం... మాస్టర్స్ అనంతరం ఆమె సామాజిక సేవ వైపు మళ్లారు. మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో ఏడేళ్లు నివసించారు. ఈ కాలంలో ఆమె సేంద్రీయ వ్యవసాయం, ప్రగతిశీల విద్యా విధానంపై పనిచేశారు. వారణాసిలో సామాజిక కార్యకర్తగా కూడా చురుకుగా పనిచేశారు. ఆమె అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి ముందుకు సాగారు. సామాజిక కార్యకర్తగా ఉన్నప్పుడు ఆమె అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే యొక్క ఉద్యమంతో అనుబంధం పొందారు. పార్టీ ప్రారంభం నుంచి ఆమ్ ఆద్మీతో అనుబంధం కలిగి ఉన్నారు.

ఆప్ లో ముఖ్యమైన బాధ్యతలు.. ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి చాలా ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించారు. 2013లో ఎన్నికల రంగప్రవేశం చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ మొదటి మేనిఫెస్టోను తయారు చేసిన మ్యానిఫెస్టో ముసాయిదా కమిటీలో ఆమె సభ్యురాలిగా ఉన్నారు. పార్టీ ప్రారంభ రోజుల్లో పార్టీ విధానాలను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధిగా కూడా అతిషి పార్టీని ప్రధాన వేదికలపై బలంగా సమర్థించారు. అతిషి జులై 2015 నుంచి ఏప్రిల్ 2018 వరకు విద్యా శాఖలో మనీష్ సిసోడియాకు సలహాదారుగా పనిచేశారు. ఆమె 2015 ఖాండ్వా జల సత్యాగ్రహంలో పాల్గొనడమే కాకుండా చట్టానికి వ్యతిరేకంగా పోరాడారు. 2020 గోవా ఎన్నికలలో.. ఆమ్ ఆద్మీ పార్టీ రెండు సీట్లు గెలుచుకోవడంలో ఆమె పాత్ర కీలకం. అప్పుడు ఆమె రాష్ట్ర ఇన్‌ఛార్జి బాధ్యతలో కొనసాగారు.

2020లో తొలిసారి ఎమ్మెల్యే...

అతిషి రాజకీయాల్లోకి వచ్చిన చాలా ఏళ్లకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆమె 2020లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2020 ఢిల్లీ ఎన్నికల్లో కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన అతిషి అసెంబ్లీకి చేరుకున్నారు. 2023లో..ఆమెకి మొదటిసారిగా కేజ్రీవాల్ క్యాబినెట్‌లో స్థానం లభించింది. మనీష్ సిసోడియాతో సలహాదారుగా పనిచేసిన విద్యా శాఖ బాధ్యతలను కూడా ఆమెకు అప్పగించారు. దాదాపు నెల రోజుల క్రితం..కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం నాడు అతిషి జెండా ఎగురవేయాలని మాజీ సీఎం అరవింద్ ప్రతిపాదించారు. అయితే.. ఆమె ఈ బాధ్యతను కైలాష్ గెహ్లాట్‌కు అప్పగించారు.

కేజ్రీవాల్ క్యాబినెట్‌లో ముఖ్య స్థానం..

కేజ్రీవాల్ కేబినెట్‌లో అత్యంత ప్రభావంతమైన మంత్రిగా అతిషి ఉన్నారు. మార్చి 9, 2023న ఢిల్లీ ప్రభుత్వ మంత్రిగా ప్రమాణం చేసిన అతిషికి విద్య, పబ్లిక్ వర్క్స్, రెవెన్యూ, వాటర్, ఫైనాన్స్, ప్లానింగ్ వంటి భారీ శాఖలను సీఎం కేజ్రీవాల్ అప్పగించారు. తొలిసారి మంత్రిగా ప నిచేసిన 18నెలల త ర్వాత ఇప్పుడు ఢిల్లీ సీఎం కాబోతున్నారు అతిషి..

# కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి

హైదరాబాద్ : పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంస్మరణ సభలో కేటీఆర్ పాల్గొని.. కామ్రేడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం..



తిట్లు, బూతులు, రోతమాటలతో రాజకీయంగా చలామణి అవుతున్న ఈ రోజుల్లో ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో జైలు జీవితం తర్వాత భారతదేశంలో ఆనాడు అత్యున్నత స్థానంలో ఉన్న ఇందిరా గాంధీ ముందు నిలబడి.. ఒక సామాన్య విద్యార్థి నాయకుడిగా, ఒక్క మాట కూడా తొణకకుండా మీరు రాజీనామా చేయండని మాట్లాడాలంటే ఎంత గుండె ధైర్యం కావాలో ఆలోచించండి. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.


మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది..

మా పార్టీలు, సిద్ధాంతాలు వేరు కావచ్చు. మీరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భిన్నాభిప్రాయాన్ని ప్రకటించొచ్చు. వారితో నాకు పరిచయం తక్కువే కావొచ్చు. కానీ ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డలుగా మా బంధం రక్తసంబంధంగానే ఉంటుంది. ఆ భావన మాలో బలంగా ఉంటుంది. బతికున్నంత వరకు ప్రజల కోసమే బతకడం కాదు.. చనిపోయాక కూడా తన దేహాన్ని భవిష్యత్‌లో ఈ దేశ ప్రజానీకానికి వైద్యం అందించే డాక్టర్లకు ఉపయోగపడాలనే ఏచూరి ఆశయం చాలా గొప్పది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డప్పుడు.. మౌనం అనేది చాలా ప్రమాదకరమని ఏచూరి చెప్పారు. అందుకే ఆయన స్ఫూర్తితో రాజ్యాంగం అపహాస్యం అయిన ప్రతిసారి ప్రశ్నిస్తూనే ఉందాం. ప్రజా హక్కుల కోసం చేతనైనంత వరకు పోరాటం చేద్దాం. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

# శ్రీవారి లడ్డూ తయారీకి రివర్స్ టెండర్లేంటి

మొదటి పేజి తరువాయి

టీటీడీని ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పానని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక లడ్డూ నాణ్యత పెంచి, పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని చంద్రబాబు వివరించారు. లడ్డూ నాణ్యత పెంచడం కోసం నందిని సంస్థ నుంచి నెయ్యి కొనుగోలు చేశారని తెలిపారు. ప్రక్షాళన చేయమని చెప్పడం ఆలస్యం... అన్ని పనులు చకచకా చేసేశారని టీటీడీ ఈవో శ్యామలరావును అభినందించారు. ఇవన్నీ ఆయన ప్రతి రోజూ బయటికొచ్చి చెప్పుకోలేదని... ఈవోగా తన పని తాను చేసుకుంటూ పోయారని కితాబిచ్చారు. టీటీడీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేది చర్చిస్తున్నామని... జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంప్రోక్షణ తీరుతెన్నులు ఎలా ఉండాలో సలహాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో నాణ్యత పరీక్షలు, సంప్రోక్షణ చేపట్టాలనుకుంటున్నామని... ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నామని వివరించారు.





శ్రీవారి లడ్డూ వివాదంపై చంద్రబాబు సీరియస్ వ్యాఖ్యలు

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైందని చెబుతూ.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు. వారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ఈమేరకు మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో లడ్డు తయారీ అపవిత్రంగా మారిందని, తయారీ పక్రియలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై తాము సీరియస్ గా విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుందన్నారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్ లతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని భక్తులకు ఆయన హామీ ఇచ్చారు.

# ఏచూరి స్ఫూర్తితో జమిలి ఎన్నికలపై పోరాడాలి



పోరాడతాం అని అన్నారాయన. జమిలి ఎన్నికలతో అధికారం కాపాడుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మార్పులు, సవరణల విషయంలో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూస్తున్నాం. దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది. దీనికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలి" అని రేవంత్ పిలుపుచ్చారు. పేదల పక్షాన తమ సహచర మిత్రపక్షమైన కాంగ్రెస్ తను ఏచూరి విబేధించారు.. నేను పీసీసీ అధ్యక్షుడ్ని అయ్యాక రెండు సార్లు కలిశానని తెలిపారు. సీతారాం ఏచూరితో మాట్లాడితే జైపాల్ రెడ్డితో మాట్లాడినట్టు ఉండేదన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడే వారు చాలా అరుదని తెలిపారు. నేను ఈ దేశానికి అంకితం అని చాలా మంది ఉపన్యాసాల్లో చెబుతుంటారు కానీ ఆచరణలో కాదన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలి అనుకున్నప్పుడు.. సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటన్నారు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడుతాం.. అన్నారు. రాహుల్ గాంధీకి ఏచూరికి చాలా సన్నిహితంగా ఉంటారన్నారు. యుపీఏ-1,2 ఏర్పాటులో అనేక చట్టాలు తెచ్చినప్పుడు పేదలకు అనుకూలమైన నిర్ణయల్లో ఏచూరి పాత్ర గుర్తు చేసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి రవణీత్ సింగ్ బిట్టు మాట్లాడిన మాటలపై మోడీ ఖండించలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతపై అసభ్య భాష మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం ఫాసిస్ట్ విధానాలకు నిదర్శనం అని తెలిపారు. "దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తికి సీతారాం ఏచూరి కృషి చేశారు. పేదల కోసం పాటు పడ్డారు. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉండే వ్యక్తులు అరుదు. రాహుల్‌గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. దశబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు" అని రేవంత్ గుర్తు చేశారు. అంతకు ముందు.. సీతారాం ఏచూరి చిత్రపటానికి కేటీఆర్, తమ్మినేని నివాళులర్పించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసి సీతారాం ఏచూరి చిరస్థాయిగా నిలిచారు. ప్రస్తుతం నేతలు పదవుల చుట్టూ పరిభ్రమిస్తున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు సీతారాం ఏచూరి నిలబడ్డారు అన్నారు.

రేవంత్ రాకముందే కేటీఆర్ ఎగ్జిట్

ఒకేవేదికపై రేవంత్, కేటీఆర్ ఉంటారని తొలుత చర్చ నడిచింది. అయితే సభ ప్రారంభ సమయంలోనే కేటీఆర్ మాట్లాడి వెళ్లిపోయారు. కేటీఆర్ వెళ్లిపోయాకే సభకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. అంతకు ముందు.. కోదండరాం పక్కనే కూర్చున్న కేటీఆర్ మాట కూడా మాట్లడలేదు. కేటీఆర్ తన ప్రసంగం ముగిశాక.. అప్పుడు కోదండరాం పలకరించారు.

## గంజాయి అమ్ముతున్న ఐఐటీ విద్యార్థి మరియు ఐటీ ఉద్యోగిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు



(కూకట్‌పల్లి) , సెప్టెంబర్ 22, 2024 (సాధనాల వీరేంద్ర):(నేటి శుభోదయ): ఎస్సార్ నగర్లోని పీజీ హాస్టల్లో ఉంటూ గంజాయి అమ్మకాలు.. ఐఐటీ విద్యార్థి పవన్ తో పాటు ఐటీ ఉద్యోగిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు!

**మణికొండ కూకట్పల్లి ఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసుల సోదాలు!**

మణికొండలో ఐటీ ఉద్యోగి లోకేష్ ఇంట్లో 1.75 కిలోల గంజాయి స్వాధీనం.. అతనికి గంజాయి అమ్మిన శ్రీకాంత్ అనే వ్యక్తిని కూకట్పల్లిలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

**కిలో గంజాయిని 20 వేలకు అమ్ముతున్న నిందితులు.**

వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసిన 22 మందిని గుర్తించి.. 22 మంది పైన కేసులు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు...

## ఘోర రోడ్డు ప్రమాదం



విజయవాడ రూరల్ (కూకట్‌పల్లి) , సెప్టెంబర్ 22, 2024 (సాధనాల వీరేంద్ర):(నేటి శుభోదయ): విజయవాడ గొల్లపూడి వైజంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం .....11 సంవత్సరాల బాబు మృతి....మరో వ్యక్తి పరిస్థితి విషమం....ట్యూషన్ కి వెళ్లిన బాబుని ఇంటికి తీసుకొచ్చే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం......రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాబు మరియు తీవ్ర గాయాలైన వ్యక్తి గొల్లపూడి వాస్తవ్యులుగా సమాచారం.....ఎస్ పి సి ఎల్ సంబంధించిన హైవ టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ యొక్క ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.....ఈ ప్రమాదంలో చనిపోయిన బాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు......రోడ్డు ప్రమాద సమాచారాన్ని అందుకున్న భవానిపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.....

## న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థుల ప్రతిభ



,షాద్ నగర్(నేటి శుభోదయ): షాద్ నగర్ పట్టణం లోని గ్రీన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ జరుగుతున్న ఓపెన్ నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2024 పోటీలో షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మెడల్స్, సర్టిఫికెట్ లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రుస్లీ ) మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదగాదడనికి కుంగ్ ఫు ఎంతో దొహద పడుతుందని తెలిపారు.

## మంత్రి తనయుడు, తుమ్మల యుగంధర్ ,వరద ప్రాంతాల్లో పర్యటన...



ఖమ్మం (నేటి శుభోదయ): ,ప్రతినిధి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు,ఈ పర్యటనలో భాగంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్లడ్ రిలీఫ్ ఫండ్" కార్యక్రమంలో పాల్గొన్నారు....ఈ సందర్భంగా మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చిన వరదలతో నష్టపోయిన చివరి బాధితుని వరకు ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు,రాబోయే రెండేళ్లలో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి ఖమ్మం పట్టణాన్ని వరద రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని,వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేటందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థలు తన వంతు కృషి చేయడం అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో ఏటువంటి సహకారం కావాలన్న తోడుగా వుంటామని అన్నారు....అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో వరదల్లో నష్టపోయిన విద్యా సంస్థల అధ్యాపకులకు,బోధనేతర సిబ్బందికి నిత్యావసర వస్తువులతో పాటు నగదు చెక్కులను అందించారు అంతే కాకుండా వరదల కారణంగా నోటు పుస్తకాలు,టెస్ట్ బుక్స్ కోల్పోయిన విద్యార్థులకు పుస్తకాలు అందించారు.....ఆ తరువాత స్థానిక 41 వ డివిజన్లో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో,అల్ సాధ్ సారథ్యంలో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది...ఈ కార్ర్యమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీవ్,యలనాటి కోటేశ్వరరావు,అల్లే సాయి కిరణ్,నల్లమోతు లక్ష్మణ్,నరుకుల్ల రాధాకృష్ణ,పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## టూ టౌన్ ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైన శాఖా మహాసభల పర్వం...



ఖమ్మం (నేటి శుభోదయ): ,ప్రతినిధి ,రానున్న 4 నెలల పాటు మండల స్థాయి నుంచి ఆల్ ఇండియా పార్టీ స్థాయి వరకు మహాసభలు...ఏచూరి స్ఫూర్తిని ముందుకు తీసుకొని వెళ్ళడమే ఆయనకు ఇచ్చే నివాళి - నున్నా నాగేశ్వరరావుప్రజా ఉద్యమాలను మరింతగా పదును పెట్టడానికి రానున్న 4 నెలల పాటు శాఖ స్థానం నుంచి పార్టీ ఆల్ ఇండియా స్థాయి వరకు వరుసగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 57 వ డివిజన్ పరిధిలోని రమణగుట్టపై పార్టీ మూడు శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. కుమారి, బిక్షం అద్యక్షతన జరిగిన ప్రారంభసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన పార్టీ నిర్మాణ కార్యక్రమాలపై చర్చించి, మరింతగా చురుకైన కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వడానికి ఈ మహాసభలు వేదికగా తయారు అవుతాయి అని తెలిపారు. రాష్ట్ర, జాతీయ మహాసభలో రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ప్రజా పోరాటాలకు రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలో మండల స్థాయి మహాసభలు జరుగుతాయని, డిసెంబర్ లో పార్టీ ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి టౌన్ లో జరుగుతాయని, ఏప్రియల్ లో తమిళనాడు మదురై నగరంలో ఆల్ ఇండియా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రాజకీయాలను బిజెపి పార్టీ పూర్తి స్థాయిలో కలుషితం చేసింది అని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయాలను బిజెపి కు వ్యతిరేకంగా ఒక తాటిపై తేవడానికి ఒక ప్లాన్ ను ఆల్ ఇండియా మహాసభలో రూపొందించడం జరుగుతుంది అని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ ఆల్ ఇండియా సెక్రటరీ సీతారాం ఏచూరి ఆశయాలను మరింతగా ముందుకు తీసుకొని వెళ్ళడానికి పార్టీ శ్రేణులు కృష్ణ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు గోపి సత్యం, భిభి, పి శాంతయ్య, పావని, విజయ, సీతారాములు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన




ఖమ్మం (నేటి శుభోదయ): ,ప్రతినిధి , తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమ, మంగళ వారాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 08.00 గంటల నుంచి ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం, ఇల్లందు మండలంలోని ముకుందాపురం, మెడికుంట, ఎల్లందుల్లపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు నేలకొండపల్లి మార్కెట్ యార్డులో జరిగే నేలకొండపల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఖమ్మం నగరం ఒకటవ డివిజన్ లోని రైస్ మిల్లు రోడ్డులో, ఉదయం 10.30గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెం రోడ్డు నెంబర్ 8 లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలో నూతన జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే కూసుమంచి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ అదనపు తరగతులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు మంత్రి పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రశంసలు 100 రోజుల్లో అద్భుతమైన పాలన జనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ



వి.ఆర్.పురం ప్రతినిధి (నేటి శుభోదయ): ఎక్కడికి వెళ్లినా! ఎన్.డీ.ఏ,ప్రభుత్వ కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు ప్రశంసలతో ముంచేత్తుతున్నారని, జనసేన అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,స్పష్టంచేశారు.వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వడ్డిగూడెం,వరరామ చంద్రాపురం,తదితర



గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలందరూ సంతోషంగా ఎంతోతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఇద్దరూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బాగుల అంజన్ రావు,కోట్ల మోహన్ రెడ్డి,కనుగుల శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరి శేషు,ముత్యాల దుర్గా ప్రసాద్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల్లో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం




వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ): రాష్ట్ర వ్యాప్తంగా,ఎన్.డి.ఏ,ప్రభుత్వ పనితీరుపై,ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై,మంచి నమ్మకంతో పాటు,రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారనే విశ్వాసం పెరిగిందని,మేధావులు, విద్యావంతులు,ఒక అంచనాలో ఉన్నారు.మొన్నటికి మొన్న విజయవాడలో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొన్న తీరు.కేంద్రప్రభుత్వం నుండి వచ్చే ఆధారణ



చూస్తే అర్ధం అవుతుంది. ఇక రంపచోడవరం నియోజకవర్గ విషయానికి వస్తే!నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే శిరీషా దేవి,చేసేకార్యక్రమాలు ప్రజలకు బాగా చేరువైందనే చెప్పాలి.శబరి,గోదావరి,వరదల్లో తన స్వంతవాహనాల్లో వరధ బాధితులను పునరావాస కేంద్రాలకు తీసుకువెళ్లడం,అవసరం (వస్తే)ఐతే అంబ్బులెన్స్,ఏర్పాటు చేయడం.నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటనలో బిజీగా బిజీగా ఉంటూ!ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని,ధైర్యాన్ని కలిగిస్తూ,ప్రజలకు సేవచేసేందుకు ఎమ్మెల్యే శిరీషా దేవి,చూపిస్తున్న కరుణ,అభిమానం,ఏజెన్సీప్రాంత ప్రజల హృదయాల్లోనూ గుడికట్టుకొని ఉందనడంలో ఎలాంటి



సందేహంలేదు.ఎమ్మెల్యే శిరీషాదేవి,తీసుకొనే





నిర్ణయాలు,రాష్ట్ర మంత్రులను,తెలుగుదేశం పార్టీ, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను,కలిసి విలీన మండలాల సమస్యలు విన్నవించడం,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవడం,ని యోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎమ్మెల్యే శిరీషాదేవి,పై మంచి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నారు.ఏది ఏమైనా ప్రజల అవసరాలు గుర్తించి పని చేయడంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీషాదేవి,నెంబర్ 1స్తానాన్ని కైవసం చేసుకుందని ప్రజలు ముక్తా కంఠంతో,చెప్పుకోవడం విశేషం.కూనవరం,వి.ఆర్.పురం బాగా వెనుకబడ్డప్రాంతం,పనులు అంతంత మాత్రంగానే ఉండే ప్రాంతం,వరదలు వస్తే మునిగే ప్రాంతం.కాబట్టి ఎమ్మెల్యే శిరీషా దేవి,దృష్టి సారించి.అన్నాక్యాంటెన్ ఏర్పాటుకు సహాకరించాలని ఇక్కడి ప్రజలు"నేటిశుభోదయ" ప్రతికాముఖంగా కోరుతున్నారు.

## మంచి నిక్కార్సైనా కార్యకర్తను కోల్పోయాం మండల కన్వీనర్ మాధిరెడ్డి సత్తిబాబు



వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ:-వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీ మంచి నిక్కార్సైన కార్యకర్తను కోల్పోయిందని వై.ఎస్.ఆర్,పార్టీ మండల కన్వీనర్ మాధిరెడ్డి సత్తిబాబు,ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రేఖపల్లి,మేజర్ పంచాయతీలోని రేఖలల్లి గ్రామస్తుడు పట్టెల సీతయ్య,భౌతిక గాయానికి,పూలమాలలు వేసి,పార్టీ జెండాకప్పి,నివాళ్ళర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో ఎంతో క్రమశిక్షణతో ఉండేవారని గుర్తుచేసుకొని విచారంవ్యక్తం చేశారు.నివాళ్ళుర్పించినవారిలో సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య,బొడ్డు సత్యనారాయణ, ముత్యాల గౌతమ్,చిక్కాల బాలకృష్ణ,రేవు బాలయ్య,మోడేం నరేష్,చీమల కాంతారావు,రెడ్డిమల్ల శ్రీనివాస్, మాచర్ల వెంగళరావు,తదితరులు హాజరై నివాళ్ళర్పించారు.

## స్వర్ణ యుగానికి నాంది రోడ్డు సౌకర్యం కల్పించిన ప్రముఖ వైద్యులు సన్మానించి సత్కరించిన ప్రజలు





వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ):సెప్టెంబర్ 22:-ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,ఇలాఖాలో స్వర్ణయుగం,కనిపిస్తుందని,వాడ బజారు,గొల్ల బజారు,మండల ప్రజలు






పేర్కొన్నారు.మండల కేంద్రంలోని గొల్లబజారు, వాడబజార్,వరకు భారీ వర్షాలకు రోడ్డు పెద్దపెద్ద గోతులుగా మారడంతో ప్రజలు నడిచేందుకు కూడా వీలులేకుండా ఉన్నందున వాడబజారు ప్రజలు స్థానిక ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,వద్దకువెళ్లి రోడ్డుకుగ్రావెల్ వేసి గోతులు పూడ్చి సౌకర్యం కల్పించాలని విన్నవించడం జరిగింది.ప్రజల కోరిక మేరకు తక్షణమే తన సొంత వాహనాలను ఏర్పాటుచేసి గోతులుకల్వర్టులు ఉన్నచోట గ్రావెల్ను పోసి రోడ్డును చదునుచేసి సౌకర్యవంతంగా ఏర్పాటుచేశారు.మరియు వేసవిలో దాహార్తికి అల్లాడుతున్న వాడ బజార్,ప్రజలవిన్నపం మేరకు 50,000/,వేల రూపాయల ఖర్చుతో బోరును ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చటం జరిగిందని వారు సంతోషం వ్యక్తంచేశారు. అంతేగాక అంధకారం అలముకున్న తమ బజారుకు వీధిలైట్లు వేయాలని కోరగా తక్షణమే లైట్లను తెప్పించి వారికి అందజేయడం జరిగింది.దీనికిగాను కృతజ్ఞతగా శనివారం జమాల్ ఖాన్,తమ బజారుకు పిలిపించుకొని,విఘ్నేశ్వర శిబిరం వద్దదైవసాక్షిగా జమాల్ ఖాన్,నిశాలువాతో సన్మానించామని తెలిపారు. తమకు చేసిన పనిని మర్చిపోలేమని,గ్రామస్తుల అందరిలోనూ,గుర్తుండిపోతారని ప్రజలు ఆయనను కొనియాడుతూ ఇలాంటి మంచి పనులు ఇంకా చేసే అవకాశం శక్తి సామర్థ్యాలు ఆ భగవంతుడు ఇవ్వాలని,వారు అభినందనలతో క జమాల్ ఖాన్,ని అభినందించారు.ఈసన్మాన కార్యక్రమంలో జె.కె.సి.టీ,ట్రస్ట్ సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్,ఎస్కే షాజహాన్,ఎస్,కే,రియాజ్, నటరాజ్,అబ్రార్ ఖాన్,గ్రామస్తులు ముత్యాల శ్రీరామ్,పసుపులేటి సాల్మన్ రాజు,పొదిలి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వం





వి.ఆర్.పురం ప్రతినిధి (నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ,కష్టంవచ్చి నప్రతీసారి రాష్ట్రాన్ని అనుభవంతో అభివృద్ధి సాధించిన ఘనతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,సొంతం చేసుకున్నారని,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఆచంట శ్రీనివాస రావు,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, స్పష్టం చేశారు.ఆదివారం, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు,మాట్లాడుతూ,మండల పరిధిలోని రేఖపల్లి,పంచాయతీలోని అన్నవరం,ఉమ్మడివరం,గ్రామాల్లో మంచి





ప్రభుత్వం.మన ప్రభుత్వం.వంద రోజులు పూర్తి చేసుకున్న ప్రభుత్వం,అనే కార్యక్రమం జరిగిందన్నారు. ఎన్.డి.ఏ.ప్రభుత్వం తీసుకొనే అద్భుతమైన,నిర్ణయాల ద్వారా రాష్ట్రం ముందుకు వెళ్తోందని,వారు స్పష్టం చేశారు.ఫస్టు లేదా రెండు తారీకునే ఉద్యోగుల జీతాలు,ఫస్టుతారీకున పెన్షన్ సౌకర్యం,ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని వారుతెలిపారు.రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీషాదేవి, పనితీరు అద్భుతంగా ఉందని, మంచి ప్రభుత్వానికి మించి పనిచేస్తుందని వారు కితాబ్ ఇచ్చారు.ఎమ్మెల్యే శిరీషా దేవి,పనితీరుకు విలీన మండలాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఆమె ఎంతోముందు చూపుతో! పనిచేస్తున్నారనిఅన్నారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వానికి అద్భుతమైన ఆధరణ లభిస్తుందని వారన్నారు.మహిళలు,యువత,ఏజెన్సీ ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతుతెలియజేస్తున్నారని,వారన్నారు.ఈకార్యక్రమంలోమాజీ జడ్పీ.టి.సీ,ముత్యాల రామారావు, కోఆప్షన్ సభ్యులు ఎం.డీ.రహీం,ఉప సర్పంచ్ పాయం లక్ష్మణ్ రావు,రాష్ట్రనాయకులు బొర్ర నరేష్ కుమార్,రాష్ట్ర ఎస్.టి,సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు బొర్ర నరసింహారావు,ముత్యాల చంద్రశేఖర్,స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణా రెడ్డి,(ఏ.ఈ,పి.ఆర్) సెక్రటరీ శివ ప్రసాద్,బూత్ కన్వీనర్ ముత్యాల శంకర్రావు,విష్ణు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తేజం స్ఫూర్తి స్వాతంత్ర్య దీప్తి అల్లూరి

- మన్యం ధీరుడు సినిమా అద్భుతంగా ఉంది
- నటించి తీసిన సత్య నారాయణ అభినందనీయులు
- నాటి మహనీయ కథను నేటి తరానికి అందించాలి బి.వి.రామ్ గొప్ప సంకల్పం చేయడం అభినందనీయం
- రెండు గంటల మన్యం ధీరుడు సహజంగా నాటి పరిస్థితులకు అద్దం పట్టింది
- అందరూ చూడాలి ఈ మన్యం ధీరుడు ప్రోత్సహించాలి
- మాజీ కేంద్ర మంత్రి సినీ మెగా నిర్మాత టి.సుబ్బరామిరెడ్డి






విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఆర్.వి.వి.సత్య నారాయణ నిర్మాతగా మారి అల్లూరి సీతారామరాజు గా నటించి తీసిన మన్యం ధీరుడు సినిమా గొప్పగా ఉందని మెగా సినీ నిర్మాత, పూర్వ కేంద్ర మంత్రి టి.సుబ్బ రామిరెడ్డి అన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం లో తన జీవితాన్ని త్యాగం చేసిన అల్లూరి ఆ నేపథ్యంలో గిరిజన, సామాన్య ప్రజల జీవితాలకు వెలుగు దిక్సూచి అయ్యి వారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంచి చేసిన అల్లూరి జీవితాన్ని చాల సహజంగా తెరకెక్కించారని ప్రశంసించారు. ఈ గొప్ప సినిమాను ఈ తరానికి చేరువ చేయాలనే తలంపుతో తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ కంకణం కట్టుకున్న ప్రయత్నిస్తున్న తీరు తనను ముగ్దున్ని చేసిందన్నారు. హైదరాబాద్ ప్రసాద్ కలర్ ల్యాబ్ లో మన్యం ధీరుడు ఆర్.వి.వి.సత్యనారాయణ, బి.వి.రామ్ లతో కలసి సినిమా చూసిన అనంతరం కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి తన భావాలను పంచుకున్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం లో ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి దారబోసిన మహనీయుల్లో అల్లూరి సీతారామరాజు గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. అలాంటి మహనీయుని జీవితాన్ని సినిమాటిక్ గా కాకుండా చాల సహజంగా దృశ్యీకరించిన తీరు అద్భుతంగా ఉంది అన్నారు. మన్యం ధీరుడు లోని ధీరత్వాన్ని పోరాట నైజాన్ని బ్రిటిషర్లు ను గడగడలాడించి వారి వెన్నులో వణుకు పుట్టించిన తీరు ఆవిష్కారం బాగుందన్నారు. గిరిజన తండాల్లో అంతర్లీనంగా ఉన్న మద్యం అలవాటు మొదలు కరువైన వైద్యం కు ఆయుర్వేద వైద్యం స్వయంగా అందించి వారిని అక్షరాస్యులు అయ్యి చైతన్యం తెచ్చుకుని స్వాతంత్ర్య పోరాట దీప్తి కి అంకితమయ్యేలా సిద్ధం చేసిన అల్లూరి ఘనతను ఈ తరానికి రేపటి తరానికి చక్కగా అందించారన్నారు. ఈ గొప్ప సినిమాను అంతే గొప్పగా తెరకెక్కించిన నటించి మెప్పించిన ఆర్.వి.వి.సత్య నారాయణ అభినందనీయులు అన్నారు. ఈ మన్యం ధీరుడు సినిమా ప్రతి ఒక్కరికీ చేరువ చేసి ఈ ప్రాంత తెలుగు శక్తి తేజం మన అల్లూరి సీతారామరాజు జీవితాన్ని అందరికీ తెలిసేలా చేయాలని కంకణం కట్టుకున్న తెలుగు శక్తి అధినేత బి వి రామ్ గొప్ప సంకల్పం చేయడం అభినందనీయం అన్నారు. బి.వి.రామ్ ఏది అనుకున్నా ఇదే పట్టుదలతో ప్రయత్నం చేస్తారని అందుకు నిదర్శనమే ప్రసాద్ ల్యాబ్ లో నేను మన్యం ధీరుడు సినిమా చూడడం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు మన్యం ధీరుడు సినిమా చూసి తెలుగు తేజం అల్లూరి సీతారామ రాజు స్వాతంత్ర్య పటిమ

వాస్తవ జీవితం పదిలంగా హృదయాల్లో నిక్షిప్తం చేసుకోవాలన్నదే తన ధ్యేయం అన్నారు.

## ఏపీలో 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఎన్టీఆర్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 'దేవర' ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. టికెట్ ధరలు, స్పెషల్ షోల విషయంపై ఇటీవల 'దేవర' టీమ్ ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ తాజాగా జీవో విడుదల చేసింది. ఈ మేరకు తొలిరోజు అర్ధరాత్రి 12 గంటల షోతో పాటు ఆరు ఆటలకు అనుమతిచ్చింది. 28వ తేదీ నుంచి ఐదు ఆటలకు పర్మిషన్ ఇచ్చింది. అలాగే టికెట్ ధరలను సైతం పెంచుకోవడానికి వెసులుబాటు కల్పించింది.

## ఏపీలో కొత్త మద్యం షాపులు..

- దరఖాస్తుల ద్వారానే రూ.400 కోట్ల ఆదాయం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఏపీలో నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ లిక్కర్ షాపులకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 3,736 దుకాణాలకు త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. వీటికి నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుం రూ.2లక్షలు గా నిర్ధారించారు.దాదాపు 15-20వేల అప్లికేషన్లు రావొచ్చని అంచనా. అలాగే12 ప్రధాన పట్టణాల్లో ప్రీమియర్ స్టోర్లకు భారీగా ఫీజు ఉంటుంది. మొత్తంగా దరఖాస్తుల ద్వారానే రూ.300 నుంచి 400 కోట్ల ఆదాయం రావొచ్చని అంచనా.

## కూటమిలోకి ఎంట్రీ లేకనే వాసు పల్లి కొత్త డ్రామా

- మానసిక ఆస్పత్రిలో చికిత్స అవసరం
- టీటీడీ లడ్డూ అపవిత్రం చేశారు




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):సీతమ్మ పేట విశాఖ దక్షిణ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యలు గర్హనీయం అని జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్ జనసేన కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ పేర్కొన్నారు. సీతంపేట దరి రాజేంద్ర నగర్ లోగల జనసేన నగర పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహణకు గానూ గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డు నమోదు చేశారు అన్నారు.వాసుపల్లి గణేష్ కుమార్ టీడీపీ,జనసేన పార్టీలో చేరడానికి పైరవీలు చేస్తున్నారు ఈ ప్రయత్నాలు విఫలమయ్యి జగన్, వైవి సుబ్బారెడ్డి మీద పొగడ్తలు డ్రామా ఆడుతున్నారు గత ఎన్నికల్లో నాలుగో వంతు ఓట్లు కూడా రాలేదు.సిఎం చంద్రబాబు నాయుడు ఈ వయసులో కూడా కష్టపడి పని చేస్తున్నారుని కొని యాడారు వాసుపల్లికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించారు ప్రభుత్వ మానసక ఆస్పత్రిలో తనిఖీలు చేసుకోవాలి అని హితవు పలికారు.ఎమ్మెల్యేగా వున్నపుడు చేసిన అక్రమాలు బయటకు వస్తాయి చర్యలకు సిద్ధంగా ఉండాలి వాసుపల్లి గతం లో హౌసింగ్ స్కాం చేశారుని ఆరోపించారు వాసుపల్లికి కూటమి పార్టీలో ప్రవేశం లేదుని ఆయన స్పష్టం చేశారు వైసిపి త్వరలో మునిగిపోయే పార్టీ అన్నారు వైసిపి నేతలు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలిని కోరారు. టీటీడీ లడ్డూ గురించి ల్యాబ్ ఇచ్చిన రిపోర్ట్ లో జంతు కొవ్వు వుందిని వుండడం విచారకరం అన్నారు హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నా యన్నారు వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసారు తెలంగాణ,కర్నాటక ఇబ్బందులు దృష్టిలో వుంచుకుని ఉచిత బస్సు హామీ అమలు కానుందని స్పష్టం చేశారు మీడియా సమావేశంలో సూరాడ తాతారావు,మీసాల వెంకట్ రావు,మోడిశెట్టి రమణ, మోతి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం 100 రోజులు దిగ్విజయంగా పాలన అందజేశారు

- జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 61 వ వార్డు వెంకన్నపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు దిగ్విజయంగా పాలన అందజేశారు, జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మాట్లాడుతూ.."ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని గ్రామ , వార్డు స్థాయిలో ఏపీలో పెద్ద ఎత్తున ప్రచారానికి శ్రీకారం చుట్టింది, శ్రీకాకుళం జిల్లా రాజాపురం నుంచి ప్రారంభించారు, ఈ కార్యక్రమం ఈనెల 26 వరకు 6 రోజులు పాటు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది తెలిపారు, కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది, టిడిపి , జనసేన ,బిజెపి నాయకులతో కార్యక్రమాలు నిర్వహించారు, ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటి క్రమ పద్ధతిలో అమలు చేయడం జరుగుతుంది, అన్న క్యాంటీలు, ఉచిత గ్యాస్ పథకం దీపావళి పండుగకి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుంది, త్వరలో అన్ని పథకాలు లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది, ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది నూకరాజు, వసంతరావు ,ఉత్తమ చౌదరి, టిడిపి నాయకులు చిన్నారావు, బిజెపి నాయకులు, జనసేన వీర మహిళలు లక్ష్మి ,రెడ్డి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల పాలన భేష్ ఎమ్మెల్యే పల్లా




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):విశాఖపట్నం జిల్లా గాజువాక పెదగంట్యాడ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవు తోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో ఇది మంచి ప్రభుత్వం పేరుతో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పల్లా పాల్గొని మాట్లాడారు గత ఐదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు నలిగిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అభివృద్ధి సంక్షేమాన్ని పక్కన పెట్టేసారని ఆరోపించారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ పురందేశ్వరి రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు సమర్ధవంతంగా పాలన అందిస్తుంటే వైకాపా నాయకులు ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తోందని అన్నారు గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వంలో అటువంటి వాటికి స్వస్తి పలికి పారదర్శకంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు అనంతరం వంద రోజుల పాలన బ్రోచర్ ను ఆవిష్కరించారు కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి,జోనల్ కమిషనర్ శేషాద్రి,కూటమి నేతలు కోన తాతారావు,కరణంరెడ్డి నరసింగ రావు,గడసాల అప్పారావు,తిప్పల రమణారెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,రాజాన రామారావు, బైపిల్లి గాంధీ,రట్టి వాసు,రెయ్యి రత్నం,కృష్ణ,స్వరూపారాణి,సుజాతసింగంపల్లి దేముడు,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం
- డ్యాన్సింగ్ స్కిల్స్‌తో అలరించిన హీరోగా మెగాస్టార్ చిరంజీవి




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):సినిమాల్లో డ్యాన్సుల్లో గిన్నిస్ రికార్డ్ సాధించిన తొలి నటుడిగా మెగాస్టార్ చిరంజీవి రికార్డ్మెగాస్టార్ అత్యధిక చిత్రాల్లో అత్యధిక పాటలకు అత్యధిక డాన్స్ మూవ్స్ చేసినందుకు రికార్డుమెగాస్టార్ 156 సినిమాల్లో 537 సాంగ్స్ కి 24 వేల డాన్స్ మూవ్స్ వేసినందుకు ఈ రికార్డు ప్రకటించారు.ఇంతకు ముందు హాస్య నటుడు బ్రహ్మానందం అత్యధికంగా 759 సినిమాలు నటించి గిన్నిస్ రికార్డు సాధించారు.

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

- ప్రజలు ఛీకొట్టినా వైసీపీకి బుద్ధి రాలేదు.



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):చెప్పిందే చెప్పి అబద్ధాలను నిజం అని నమ్మిచాలని విజయసాయిరెడ్డి ప్రయత్నిస్తున్నారని మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు.

## భారత దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్ మోడల్ ఇదే!

- నోకియా 1100 మోడల్ ఫోన్




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఇప్పుడు కాలంలో మన వద్ద కూడా అతని దగ్గర ఉన్న అటువంటి ఫోన్ ఉండాలి అనే స్థాయి నుంచి ఎవ్వరికీ ఉండని ఫోన్ కొనేందుకు రూ.లక్షలు వెచ్చించే స్థాయికి చేరుకున్నాం.మొబైల్ ఫోన్ వచ్చినతొలినాళ్ల లో ప్రతి ఇంట్లో'నోకియా 1100' ఫోన్స్ ఉండేవి. ఇప్పటివరకూ అత్యధికంగా అమ్ముడైన ఫోన్ మోడల్ ఇదేనని మీకు తెలుసా

### ఇప్పటి వరకు మొత్తం 250 మిలియన్ల 'నోకియా 1100'

ఫోన్ల విక్రయాలు జరిగాయి. దీని తర్వాత 'నోకియా1110' మోడల్ (248%వీ) ఖూష్ట్రశీఅవ% 6/6ం మోడల్ )ఉన్నాయి.

## తల్లికి వందనం' పథకాన్ని ఖచ్చితంగా అమలు చేస్తాం:

- మంత్రి రామానాయుడు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఏపీలో ఇచ్చిన హామీ ప్రకారం 'తల్లికి వందనంపథకాన్ని అమలు చేస్తామని మంత్రి రామానాయుడు స్పష్టంచేశారు. ఎంత మంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. '2019లో జగన్ అధికారంలోకి వచ్చిన 9 నెలలకు 'అమ్మ ఒడి' అమలు చేశారు. ఇప్పుడు 2, 3 నెలలకే అమలు చేయలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. ?15వేలు అని చెప్పి తక్కువ డబ్బులిచ్చి మోసం చేశారు.అలాగే ఐదేళ్లలో ఒక ఏడాది ఈ పథకాన్ని కూడా అమలు చేయలేదు' అని మంత్రి విమర్శించారు.

## ముంబయి నటి కేసులో విద్యాసాగర్ ను అరెస్టు చేశాం

- ఇవాళ అర్థరాత్రికి విద్యాసాగర్ ను విజయవాడకు తీసుకొస్తాం

- విద్యాసాగర్ ను సోమవారం కోర్టులో హాజరుపరుస్తాం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ముంబయి నటి కేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుగుతోందిఈ కేసులో ఇంకా ఎవరెవరు ఉన్నారనేది ఆరా తీస్తున్నాంలిముంబయి నటికి భద్రత కల్పిస్తున్నాం. విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు..

## తిరుమల నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):తిరుమలకు పంపే నందిని ఆవు నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ లాకింగ్ సిస్టమ్ వల్ల మార్గమధ్యలో ఎవరూ ట్యాంకర్‌ను తెరవలేరని, టీటీడీ అధికారులు ఓటీపీ ఎంటర్ చేస్తేనే తెరుచుకుంటుందని అన్నారు. నెల రోజుల క్రితమే టీటీడీకి నెయ్యి సరఫరాను పునరుద్ధరించామని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ వివరించింది.

## 26న జనసేన పార్టీలోకి చేరనున్న ముగ్గురు వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు




**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఏపీలో రోజు రోజుకి జనసేన పార్టీ పుంజు కుంటుంది.ఈ నెల 26న వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య తమ పార్టీలో చేరుతున్నట్లు జనసేన ప్రకటించింది.వీరితోపాటు విజయనగరం జిల్లాకు చెందిన అవనపు విక్రమ్, భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్, రత్నభారతి కూడా పార్టీ కండువా కప్పుకోనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ట్వీట్ చేసింది.**

## అన్న క్యాంటీన్లకు పసుపు రంగును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్





విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్నక్యాంటీన్ల భవనాలకు టీడీపీ రంగులు వేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో ఏపీఎన్జీవో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పిటిషన్ వేశారు. ప్రభుత్వ భవనాలకు అధికార పార్టీ రంగులు వేస్తున్నా కానీ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన పిటిషన్లో పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేస్తున్నారని ఇది సుప్రీంకోర్టు, హైకోర్టుతీర్పులకు ఇది విరుద్ధమని చంద్రశేఖర్రెడ్డి తెలిపారు.

## చరిత్ర సృష్టించిన భారత్ చెస్ ప్లేయర్స్




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ):చెస్ ఒలింపియాడ్-2024లో భారత్ చరిత్ర సృష్టించింది. టోర్నీలో భారత్ తొలిసారి పసిడి పతకాన్ని గెలుచుకుంది. ఓపెన్ సెక్షన్‌లో భారత్ మరో రౌండ్ మిగిలుండగానే 19 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అమెరికా చెస్ ప్లేయర్ ఫాబియానో కురువాను ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ఓడించాడు. దాంతో దొమ్మరాజు గుకేశ్ నవంబర్‌లో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తలపడనున్నారు.

## హెచ్ ఐ వి కి టీకా వచ్చేసింది..!!




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):హెచ్ఐవీ నియంత్రణకు అమెరికా లోని ఎంఐటీ పరిశోధకులు ఓ టీకాను అభివృద్ధి చేశారు.ఈ టీకాను వారం వ్యవధిలో తొలి డోసులో 20 శాతం, రెండో డోసులో 80 శాతం వ్యాక్సిన్ను రోగికి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. స్వల్ప వ్యవధిలో ఇచ్చే ఈ రెండు డోసులతో వైరస్ మ్యుటేషన్ జరిగేలోగా టీకా తన పనిని చేస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో సానుకూల ఫలితాలువచ్చినట్టు వెల్లడించారు.

## ఈ నెల 25న వరద బాధితులకు సాయం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఏపీలో భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు ఈ నెల 25న పరిహారం అందజేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరదలకు ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ మునిగిన వారికి రూ.25 వేలు, మొదటి, ఆపై అంతస్తు మునిగిన వారికి రూ.10 వేలు నేరుగా అకౌంట్లలో జమ చేయనున్నారు. నష్టపోయిన వ్యాపారులు, వాహనాలు దెబ్బతిన్న వారికి, పంటలు నష్టపోయిన వారికి కూడా బుధవారం రోజునే అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఏపీలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):24 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్.


## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో దేవాలయంలో తనిఖీలు

- సింహాచలం దేవస్థానంలో నెయ్యి సీజ్



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఆంధ్రప్రదేశ్ లో విశాఖ జిల్లాలోని సింహాచలం దేవస్థానంలో 945 కిలోల నెయ్యిని సీజ్ చేసినట్లు ఆహారభద్రతాధికారి అప్పారావు వెల్లడించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో దేవాలయంలో తనిఖీలు చేశామని ఆయన తెలిపారు. సీజ్ చేసిననెయ్యి ఏలూరు జిల్లా రైతు డెయిరీ నుంచి సరఫరా అయ్యిందని శాంపిల్స్ కోసం ల్యాబ్ కు పంపించామని వివరించారు. లడ్డూ తయారీలో వాడే ఇతరపదార్థాలను కూడా ల్యాబ్ కు పంపామని పేర్కొన్నారు.

## ఏపీలో టెట్ హాల్టికెట్లు విడుదల




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ):ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్-2024 పరీక్షలకు సంబంధించిన హాల్టికెట్లు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ టెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నారు.అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి.అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్లను పొందొచ్చు.

## నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న అతిషి.. కేబినెట్ భేటీ..?



ఈ నెల 21వ తేదీన (శనివారం) ఢిల్లీ రాష్ట్ర ఎనిమిదో ముఖ్యమంత్రిగా అతిషి మర్లెనా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, ఈరోజు (సోమవారం) ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.దీంతో పాటు మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉంది. అయితే, అతీషి.. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో తాను నిర్వహించిన 13 మంత్రిత్వ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. ఇందులో ప్రధానంగా విద్య, రెవెన్యూ, ఫైనాన్స్, విద్యుత్ తో పాటు %ూఔణ% మొదలైనవి ఉన్నాయి. ఆమెతో పాటు మంత్రివర్గంలోని ఇతర మంత్రులు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.అయితే, అతీషీ మర్లెనా ముఖ్యమంత్రి పదవిలో మరో 5 నెలలే ఉంటారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలిస్తే, మళ్లీ అరవింద్ కేజ్రీవాల్ సీఎం అయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆమెకు పరిపాలన చేసేందుకు ఐదు నెలలే ఛాన్స్ ఉంది. ఇంత తక్కువ టైమ్‌లోనే ఆమె ముఖ్యమంత్రిగా తన మార్క్ చూపించాల్సి ఉండనుంది. అదే సమయంలో తన మంత్రిత్వ శాఖలనూ చూసుకోవాల్సిన పరిస్థితి కూడా ఉంటుంది. మళ్లీ ఆప్ ని అధికారంలోకి తేవాల్సిన బాధ్యత కూడా అతీషీ పైనే ఉంటుంది.

# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమానులు ఉన్నారని. ఏం జరిగినా తమకు తెలుస్తుందని చెప్పారు తప్పకుండా అన్నీ బయటకు వస్తాయని , అన్నీ బయట పెడతామని కేటీఆర్ హెచ్చరించారు.

## రేవంత్ రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలి..

ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తాం..

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే వద్దకు మంత్రి పొంగులేటి తనతో కలిసి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

# బెంగాల్ వరదలపై ప్రధానికి దీదీ రెండో లేఖ



కోల్‌కతా: తమ రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి రెండో లేఖ రాశారు. రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతి లేకుండా దామోదర్ వ్యాలీ కార్పోరేషన్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో అనేక జిల్లాలు నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ.. డీవీసీ రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతి దశలోనూ రాష్ట్ర అధికారులకు తగిన సమాచారం ఇచ్చామని వివరణ ఇచ్చారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ..."డీవీసీ డ్యామ్‌ల నుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి, సహకారంతో జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సంప్రదించాల్సి ఉంటుంది. అయితే.. అలా జరగలేదు. అన్ని కీలక నిర్ణయాలను కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జలశక్తి మంత్రిత్వశాఖ, కేంద్రం ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారు" అని ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజర్వాయర్ల నుంచి నీటిని తొమ్మిది గంటల పాటు ఏకధాటిగా విడుదల చేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపట్లో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కాదన్నారు.

# ఎన్నికల హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాం..



**అమరావతి,:** కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన చాలా బాగుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో మాట్లాడుతూ.. ప్రజలు ఏం కోరుకున్నారో అలాంటి పాలన అందించగలిగామన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు తోడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నడుస్తుందన్నారు. తెనాలిలో 100 రోజుల్లో గంజాయిని అరికట్టగలిగామన్నారు. ఇప్పటికే 80శాతం గంజాయిని నిర్మూలించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం, త్వరలోనే వాట్సాప్ నెంబర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## 'ఇప్పటికీ అర్థం కాలేదంటే..' హెజ్‌బొల్లాకు నెతన్యాహు హెచ్చరిక!



ఇంటర్నెట్ డెస్క్: ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని విధంగా దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థం చేసుకోకపోతే.. త్వరలోనే అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధవిమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈక్రమంలో ఏకంగా 16 మంది అగ్రశేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య ఆదివారం కూడా భీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా.. 3వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

## సీఎల్పీ భేటీ.. హాజరైన అరెకపూడి గాంధీ, దానం, ప్రకాశ్‌గౌడ్, కడియం




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష(సీఎల్పీ) సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం జరిగింది. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించనున్నారు. రాష్ట్ర రాజకీయాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించినప్పుడు సీఎల్పీ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్‌లో చేరిన పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, కడియం శ్రీహరి తదితరులు హాజరయ్యారు.

# గణపతి బప్పా ఏందయా.!



గణపతి బప్పా వచ్చాడు పోయాడు. అందరికీ సందడి, సందడి. కొందరికేమో వ్యాపారం, ఇంకొందరికి రాజకీయం. ఏమైతేనేం అందరి కోర్కెలూ తీర్చిపోయాడని చాలామంది అనుకుంటున్నారు. ఆ కోర్కెలు ఏమిటన్నవి ఎవరికి వాళ్ళకు తెలుసు. సర్వ మతాల మధ్య సఖ్యత కోసం లోకమాన్యుడు మొదలు పెట్టిన ఈ గణపతి ఉత్సవాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రారంభించారు. తరువాత అవి వివిధ రకాలుగా మారిపోయి ప్రస్తుత రూపాన్ని సంతరించుకున్నాయని కొందరంటే ఈ విధంగా అఘోరించాయని ఇంకొందరనొచ్చు. పదాలు వేరే కాని అర్థం ఒకటేనని గమనించాలి మనం. రాజకీయాల్లోలా కాకుండా జమిలిగా చేసే ఈ ఉత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారు. ఒక తలపై రూమి టోపి, ఒక తలపై గాంధి టోపి, క్యా భాయ్ అని అంటాడొకడు, ఏమోయని అంటాడొకడు అని సినారె ఎప్పుడో రాశారు. మతాలు, భాషలు వేరైనా మనమంతా భాయీ భాయీ అన్నాడు. ఈ భాయీల మధ్య చిచ్చు పెట్టేవారు కొందరైతే అన్న రామారావు లాంటి వాళ్ళు ఇంకా కొంతమంది అభ్యుదయవాదులు వారి మధ్య స్నేహాన్ని పెంచారు. విమోచన దినమా, స్వాతంత్ర్యదినమా అని పోట్లాడుకునే సమయంలోనే ఈ వినాయకచవితి వస్తుంటుంది. వినాయక నిమజ్జనానికి ఎవరికిష్టమైన పేరు వాళ్ళు పెట్టలేదని ఒక్కోసారి ఆనందపడుతుంటారు కొందరు. లేదంటే పాపాలను విమోచన చేస్తాడని కొందరు, లేదూ పాపాత్ముల నుండి స్వేచ్ఛ తెస్తాడని కొందరు ఇలా ఎవరికి అవసరమైనది వాళ్ళు చెప్పొచ్చు. అసలు నల్లగొండ నుండి బయలుదేరిన అరుణవీరుల వల్ల తెలంగాణ విముక్తి పొందిందని, అదే పోరాట స్ఫూర్తిని కలిగించిన అంశమని ఈ ఇద్దరూ చెప్పరు. జంట నగరాల్లో ప్రజలు సఖ్యతగా ఉన్నారంటే సెక్యులర్ శక్తులన్నింటి పాత్ర ఉందని గమనించాలి. ఇక పంచ భూతాల గురించీ తెలుసుకోవాలి మనం. అంటే ఐదు భూతాలు అని అనుకునేరు. గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని ఇవన్నమాట లెక్క ప్రకారం. ఎవరి లెక్క అంటే దానికి పెద్ద స్టోరీ ఉంది. అందుకే ఆ ఐదు భూతాలు ఏమిటి అనే వరకే మన పని. విషయానికొస్తే ఈ పంచ భూతాలను కొన్ని భూతాలు గణపతి బప్పా పేరు పెట్టుకొని కాలుష్యం చేస్తున్నారు. పేల్చే టపాకాయలు గాలి లోకి కాలుష్యాన్ని వెదజల్లడమే కాదు. గాలి ద్వారా పోయి చెవులను పాడు చేస్తున్నాయి. డిజె శబ్దాల గురించి చెప్పే పనే లేదు. ఈ శబ్ద కాలుష్యం చెవులనే కాదు మెదడును కూడా చెడగొడుతుందని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఎవరు వింటారు వాళ్ళ మాటలు చెప్పండి? నీరు రకరకాల రూపాల్లో దర్శనమిస్తుంది ఈ వినాయక నిమజ్జనాల సందర్భంగా. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయనాలు, రంగులు కలిపి తయారు చేసిన బొమ్మలు నీటిని ప్రమాదంలో పడేస్తున్నాయి. దీనివల్ల నీటిలో కాలుష్యం పెరిగి అది భూమిలోకి ఇంకిపోవడమే కాకుండా గాలిలో కూడా మార్పులు తెస్తుంది. ఎండలో వచ్చిన మినరల్ వాటర్ బాటిళ్ళు, కూల్ డ్రింకు సీసాలు నీటినే కాదు గాలిని, భూమిని, ఆకాశాన్ని చివరికి మనుషుల ఆరోగ్యాల్ని పాడు చేస్తున్నాయి. ఇక యువతకు మందుబాటిళ్ళు ఇస్తున్నారు కదా. వాటిలోనూ నీళ్ళే కదా, ఇంకో రూపంలో. ఇక చెత్తను ఎక్కడికో తీసుకుపోయి పారేసే బదులు, కాల్చేస్తే సులభం కదాని ఆ పని చేస్తున్నారు కొందరు. ఆ విధంగా అగ్నిని వాడి చేస్తున్న కాలుష్యం ఆకాశానికి చేరి అక్కడ ఓజోన్ పొరను దెబ్బ తీస్తుంది. ఊరకే ఎండలు, కుండపోత వర్షాలు, క్లౌడ్ బర్స్టింగులు, వరదలు ఇలాంటి వాటి వెనుక మానవుడు చేస్తున్న కాలుష్యం మనం చూడొచ్చు. సంబురాలు చేసుకునే ప్రతి విషయాన్నీ చేసుకోవాల్సిందే. తప్పు లేదు. ఆ సంబురాల్లో జనం కావాలి, జనం రావాలంటే మొదట వారు ఆరోగ్యంగా ఉండాలి. భక్తి పారవశ్యంలో పంచభూతాల మీద భక్తిని కూడా చాటాలి. పొద్దున లేచినప్పటి నుండీ పంచభూతాలను పూజించేవాళ్ళు ఇంత ముఖ్యమైన విషయాన్ని ఎలా మరచిపోయారో అర్థం కాదు. నిజంగా తమ చుట్టూ ఇంతగా నష్టం జరుగుతున్నట్టు నాయకులందరికీ తెలుసు కాని వినాయకుడికి తెలియదు. తెలిసే అవకాశమూ లేదు. పర్యావరణ ప్రేమికులకు తెలిసినా వాళ్ళ మాట వింటున్నట్టు నటిస్తారే కాని ఎవ్వరూ వినరు. అందుకే గణపతి బప్పా ఇది ఏందయా అని అడగాలనుంది.

# అంతరిక్ష పరిశోధనకు భారీ ప్రోత్సాహం



కేంద్ర కేబినెట్ గగన్‌యాన్, చంద్రయాన్ మిషన్ల విస్తరణకు అత్యధికంగా నిధులు కేటాయిస్తూ ఆమోదించడం భారత అంతరిక్ష పరిశోధనలో ఒక ముందడుగు. రూ. 2,104 కోట్లతో చేపట్టే చంద్రయాన్ 4 ద్వారా 2040 నాటికి చంద్రుని పైకి భారతీయ వ్యోమగాములను పంపించి అక్కడి మట్టిని, శిలలను పరిశోధన కోసం భూమిపైకి తీసుకురావాలన్నదే ఈ మిషన్ లక్ష్యం. భూమి దిగువ కక్షలో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేలా 'తదుపరి తరం లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) 'సూర్య' అభివృద్ధికి రూ. 8,240 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. ఇస్రో లాంచ్ వెహికల్ మార్క్ 3 కంటే మూడు రెట్లు అధికంగా పేలోడ్‌ను ఇది మోసుకెళ్లగలదు. మార్క్3 తో పోలిస్తే ఖర్చు మాత్రం కేవలం 50 శాతమే పెరుగుతుంది. ఇదే విధంగా వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా శుక్రగ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. దీని కోసం రూ. 1,236 కోట్లు కేటాయించారు. చంద్రయాన్4 మిషన్‌కు పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీనే ఉపయోగిస్తారు. చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావడంతో చంద్రయాన్ 4ను ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. అంతరిక్షంలో సొంతంగా 'భారతీయ అంతరిక్ష కేంద్రం' నిర్మించుకోవాలన్న ఆసక్తిని చూపిస్తోంది. గగన్‌యాన్‌లో భాగంగా 2028 డిసెంబర్ నాటికి ఎనిమిది మిషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుంది. గగన్‌యాన్‌కు రూ. 20,193 కోట్లు కేటాయించింది. ఈ కార్యక్రమం విస్తరణ కోసం అదనంగా రూ. 11,170 కోట్లు కేటాయించింది. ఇంత ప్రాధాన్యం ఇవ్వడం భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఇదే మొదటిసారి. అంతరిక్ష పరిశోధనలో మన దేశం అనేక విజయాలు సాధించగలిగింది. ఒకేసారి అనేక ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఘనతను కూడా సాధించింది. మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్ట నిర్మాణం నుంచి ఎన్నో ఉపగ్రహాలను రూపొందించింది. 2014 లో మంగళయాన్ ద్వారా కుజ కక్షలోకి ఉపగ్రహాన్ని పంపించగలిగింది. 2016 లో సెప్టెంబర్‌లో ఒకే రాకెట్ ద్వారా అనేక ఉపగ్రహాలను రెండు వేర్వేరు కక్షల్లో ప్రవేశపెట్టింది. 2017లో ఒకే యాత్రలో 104 ఉపగ్రహాలను భారత్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టగలిగింది. ఈ విధంగా చేసిన మొట్టమొదటి ఆసియా దేశంగా ఖ్యాతి సాధించింది. 2008 అక్టోబర్ 22న ప్రయోగించిన చంద్రయాన్ 1 చంద్రుడి ఉపరితలానికి 100 కిలోమీటర్ల దూరంలోని ఆ గ్రహ కక్షలో పరిభ్రమిస్తూ చేపట్టిన పరిశోధనలో చంద్రునిపై నీరు ఉన్నట్టు వెల్లడించింది. అయితే రెండేళ్ల పాటు చంద్రభ్రమణం చేయడానికి ఆ యాత్ర సంకల్పించినప్పటికీ, ఆ వ్యోమనౌకతో భూమికి సంబంధాలు తెగిపోవడంతో ఏడాదికే దాని చరిత్ర ముగిసిపోయింది. 2019 జులై 22 న చంద్రయాన్ 2 చంద్రుని పైకి దూసుకు వెళ్లినా పాక్షికంగా విఫలమైంది. ఆ ఏడాది సెప్టెంబరు 7 న చంద్రుడిపైకి దిగే సమయంలో దాని ల్యాండర్ భూమితో సంబంధాలను కోల్పోయింది. అయితే చంద్రయాన్ 3 మాత్రం విజయవంతమై దీనిని సాధించిన నాల్గవ దేశంగా భారత్ విశేష ఖ్యాతిని సాధించుకుంది. భారత్ కన్నా ముందు అమెరికా, రష్యాలు చంద్రుడి మీదకు విజయవంతంగా వెళ్లగలిగాయి. మొట్టమొదటిసారిగా అమెరికా నుంచి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ 1969లో చంద్రుడిపై కాలు మోపగలిగారు. చంద్రుని ఉపరితలంపై కొన్ని గంటలు ఆయన నడవగలిగారు. ఆయనే కాకుండా మరికొంతమంది అమెరికన్ వ్యోమగాములు చంద్రుడిపై వెళ్లగలిగారు. చైనా, రష్యాలు భారీగా వెచ్చించి చంద్రయాత్రలను చేపట్టగా, భారత్ మాత్రం పరిమిత వ్యయంతోనే చంద్రయాన్ 3 యాత్రను విజయవంతం చేయడం ప్రత్యేకించి చెప్పుకోదగిన విశేషం. ఎంతో పటిష్ఠంగా నిర్మించిన ఎల్‌విఎం 3 ఎం4 రాకెట్ చంద్రయాన్ 3 ని భూకక్షలో విజయవంతంగా చేర్చగలిగింది. చిమ్మచీకటిలో ఉండే చంద్రగ్రహ దక్షిణ ధ్రువంలోని ప్రత్యేక లక్షణాలపై పరిశోధనలు చేపట్టింది. ఇదే స్ఫూర్తితో ఇప్పుడు చంద్రయాన్ 4 మిషన్‌కు ఇస్రో సన్నాహాలు చేస్తోంది. చంద్రుడిపై అత్యంత విలువైన ఖనిజ వనరులు ఉన్నాయని అమెరికా, చైనా దేశాలు చెబుతున్నాయి. చంద్రుని అవతలి వైపు పరిశోధనలు సజావుగా చేపట్టిన చైనా 2030 నాటికి మనుషులతో కూడిన అంతరిక్ష నౌకను చంద్రుడిపైకి పంపిస్తానని ప్రకటించింది. భారత్ దేశం కూడా అంతరిక్ష పరిశోధనల్లో తన సామర్థ్యాలు ఏమాత్రం తక్కువ కావని ఇస్రో అనేక సార్లు నిరూపించింది. ఇప్పుడు చంద్రయాన్ 4 విజయవంతమైతే ప్రపంచ అంతరిక్ష పరిశోధనల దేశాల సరసన భారత్ నిలబడగలుగుతుంది. అందుకనే ఈసారి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు భారీగా నిధులు కేటాయించింది. నిధులు కేటాయించడమే కాదు కొన్ని లక్షాలను నిర్దేశించింది. స్వయం సామర్థ్యంతో ఈ మిషన్లు చేపట్టడం మన దేశానికి గర్వకారణం.

# 'వికసిత్' లక్ష్యానికి విద్వేషాల తూట్లు



వికసిత్ భారత్‌ను 2047 నాటికి సాధించగలమని మోడీ ప్రభుత్వం చెబుతోంది. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల సామాజిక సంస్కృతులను, వారి జీవన వ్యవహారాలను సమానంగా ఆదరించకపోతే వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడం ఎలా సాధ్యం అన్నదే ప్రశ్న. మాల్స్, మల్టీప్లెక్స్‌లు, ఆకాశహర్మ్యాలు, నేషనల్ హైవేలు, వందే భారత్‌లు ఇవేనా వికసిత్ భారత్ అంటే.. వీటి నుంచి సాధించిన జిడిపియేనా వికసిత్ భారత్ అంటే!.. దేశంలోని అన్ని కులాలను, మతాలను కలుపుకునే సమానత్వ సోదరత్వ భావాలను పాదుకొలిపిననాడే వికసిత్ భారత్ లక్ష్యం వికసిస్తుంది. కానీ దేశంలో వర్గాలవారీగా, కులమతాల వారీగా విద్వేషాలు, హింసాత్మక సంఘటనలు గత కొన్నేళ్లుగా పెచ్చరిల్లుతున్నాయి. వీటిని ప్రభుత్వాలు ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. గోరక్షణ పేరుతో కొంతమంది దుండగులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నా బాధితులకు న్యాయం సరిగ్గా జరగడం లేదు. గత నెల మహారాష్ట్రలో రైలులో వెళ్తున్న అష్రఫ్ అలీ సయ్యద్ హుస్సేన్‌ను బీఫ్ (గొడ్డు మాంసం) తీసుకెళ్తున్నాడని ఒక గుంపు విపరీతంగా దాడిచేసింది. మరో కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన 22 ఏళ్ల సబీర్ మాలిక్ గోమాంసం విక్రయిస్తున్నాడని హర్యానాలోని చరీ?దాద్రి జిల్లాలో గోరక్షకులు దాడిచేశారు. అదే కారణంతో హర్యానాలోని జాతీయ రహదారిపై 19 ఏళ్ల ఆర్యన్ మిశ్రాను ముస్లింగా, పశువుల దొంగ గా అనుమానించి గోరక్షకులు కాల్చిచంపారు. ఈ కేసులో హర్యానా పోలీస్‌లు ఐదుగురిని అరెస్టు చేసినప్పటికీ పొరపాటున తాము అరెస్టు చేశామని చెప్పివారిని విడిచిపెట్టారు. ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో ఒక విద్యార్థి నాన్‌వెజిటేరియన్ బిర్యానీ తెచ్చుకున్నాడని ఆ స్కూలు ప్రిన్సిపాల్ ఆ విద్యార్థికి శిక్ష విధించాడు. బాధితుడైన విద్యార్థి తల్లి తన కుమారుడిని చితకబాది గదిలో మూడు నాలుగు గంటలు బంధించి చివరకు విడిచిపెట్టారని ఆరోపించింది. కానీ దీనికి తగిన సాక్షాధారాలు లేవని పోలీస్‌లు చేతులు దులుపుకున్నారు. 2016లో పశువుల కాపరులైన ఇద్దరు ముస్లింలను మార్కెట్‌కు పశువులను తీసుకెళ్తుండగా హింసించి చంపారు. వీరిలో ఒక కుర్రాడు జార?ండ్‌లోని లతేహార్ జిల్లా మారుమూల గ్రామస్థుడు. హర్యానాలో చార్కిదాద్రి జిల్లాలో వలస కార్మికుడు సబీర్ మాలిక్‌ను చచ్చేంతవరకు హింసించారన్న ఆరోపణపై పోలీస్‌లు ఐదుగురిని అరెస్టుచేశారు. ఒడిశాలోని ఒక కాలేజీ హాస్టల్‌లో బీఫ్ వండారని ఏడుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ హాస్టల్ నుంచి బహిష్కరించారు. ఇలాంటి దారుణాలు వికసిత్ భారత్ లక్ష్యం గల భారత్‌లో కొనసాగుతుండడం శోచనీయం. హిందువులు గోవులను ఆరాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. గోవధను గోమాంస క్రయవిక్రయాలను చాలా రాష్ట్రాలు నిషేధించాయి కూడా. కానీ గోరక్షణ పేరుతో హత్యలకు పాల్పడడమే ఘోరాతిఘోరమైన నేరం. గోవులను రక్షిస్తున్నామని చెప్పి హత్యలను సాధారణం చేసిన దేశం.. ప్రజాస్వామ్యం అన్న నినాదాన్ని ఎలా ఇవ్వగలుగుతుంది? గోరక్షణ పేరుతో సాటి మనిషిని హతమార్చడం హిందుత్వకు వ్యతిరేకమని సాక్షాత్తు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ ఒకసారి ప్రస్తావించడం గమనార్హం. 201017 మధ్యకాలంలో దేశంలో గోరక్షక దళాలు 63 సార్లు హింసాత్మక దాడులకు పాల్పడ్డాయని రాయిటర్స్ సంస్థ నివేదిక వెల్లడించింది. ఈ దాడుల్లో సగం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి ఏడేళ్లలోనే జరిగిన గోదాడుల్లో మృతి చెందిన 28 మందిలో 24 మంది ముస్లింలేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో సగానికి సగం కేవలం వదంతుల పైనే జరిగాయని తేలింది. ఏ సమాజం లేదా ఏ ప్రజల ఆహారంలోనైనా వారి ఎంపికను ఏ విధంగా ద్వేషిస్తాం? ఆహారం అన్నది వ్యక్తిగతమైన అవకాశం. జనాభాలో 90 శాతానికి పైగా ముస్లింలే ఉన్న లక్షద్వీప్‌లో జంతువధను నిషేధించడం ఆ వర్గం ఆహారాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకున్న చర్య కాదా? ఇండోనేషియా, మలేషియాలను ఉదాహరణగా తీసుకుందాం. ఆగ్నేయాసియాలోని ఈ రెండు దేశాల్లో ముస్లింల జనాభాయే మెజారిటీ సంఖ్యలో ఉంటారు. ముస్లింలు సంప్రదాయంగా పోర్క్‌ను తీసుకోరని ప్రతివారికీ తెలుసు. అక్కడ పోర్కును తినవద్దని మైనార్టీలనుగాని, టూరిస్టులనుగాని ఎవరూ అడ్డగించరు. రెస్టారెంట్లలో పోర్క్‌పై ప్రకటనలు ఉన్నా ఎవరూ నిరోధించరు. నేషనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ సర్వే ప్రకారం 2019లో 47% మంది భారతీయులు వారానికి ఒకసారి మాంసాహారం తీసుకుంటారని బయటపడగా, ఇప్పుడు 57% మంది మాంసాహారం తీసుకుంటారని తేలింది. మరి మాంసాహారం తినవద్దని హిందువులమైన మనం శాసించగలమా ?

## జగన్ ను మరింత డిఫెన్స్ లో పడేసిన పవన్ కళ్యాణ్



అమరావతి : తిరుమల లడ్డూ వివాదంలో పవన్ తీరు మరింత చర్చకు దారితీస్తోంది. జాతీయస్థాయిలో సైతం హాట్ టాపిక్ గా మారింది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతు కొవ్వు కలిపారని వివాదం రేగిన సంగతి తెలిసిందే. లక్షలాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఈ వ్యవహారం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. ఆయన చేసిన ట్వీట్ జాతీయ స్థాయిలో సైతం వైరల్ గా మారింది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పవన్ అభిప్రాయపడ్డారు. ఇందుకుగాను ప్రత్యేక చట్టంతో ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై నేషనల్ లెవెల్ లో చర్చ జరుగుతోంది. అదే సమయంలో ఈ వ్యవస్థ ఏర్పాటు అనేది ఇతర మతాలకు వ్యతిరేకం కాదని కూడా పవన్ తేల్చి చెప్పారు. మరోవైపు వైసిపి హయాంలో అడ్డగోలు వ్యవహారాలు నడిచాయని బయట పెట్టడంలో పవన్ సక్సెస్ అయ్యారు. మాజీ సీఎం జగన్ ను డిఫెన్స్ లో పెట్టారు. తాజాగా పవన్ ప్రాయశ్చిత దీక్ష ప్రారంభించారు. 11 రోజులు పాటు ఈ దీక్ష కొనసాగించనున్నారు. చివరి రోజు తిరుమలలో శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్షను స్వీకరించిన సందర్భంగా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు.గత ఐదేళ్లుగా తిరుమలలో అడ్డగోలు వ్యవహారాలు నడిచాయని గుర్తు చేశారు.భక్తుల మనోభావాలు దెబ్బతీనేలా అనేక వ్యవహారాలు వైసిపి ప్రభుత్వం నడిపిందని చెప్పుకొచ్చారు. దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. లడ్డుప్రసాదం తయారీలో ఏదో జరుగుతోందని గతంలోనే అనుమానించిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా సరే సరైన చర్యలు తీసుకోలేదని చెప్పుకొచ్చారు.శ్రీవాణి ట్రస్ట్ పేరిట కోట్లాది రూపాయల గోల్మాల్ జరిగిందని పవన్ గుర్తు చేశారు.చివరకు శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో జంతు కొవ్వు వాడారని బయటపడడం దురదృష్టకరమన్నారు. తిరుమలలో ఇంత జరుగుతుంటే చైర్మన్గా వైవి సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. శ్రీవాణి ట్రస్ట్ పేరిట పదివేల రూపాయలు వసూలు చేసి.. 500 రూపాయల రసీదు రాసిన విషయాన్ని . మిగతా సొమ్ముప్రస్తావించారుము ఎటు పోయిందని నిలదీశారు. ఇంత జరిగినా జగన్ అడ్డగోలుగా సమర్ధించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సనాతన ధర్మ పరిరక్షణ పై జాతీయస్థాయిలో చర్చ జరగాల్సిందేనని తేల్చి చెప్పారు. అయితే ఈ వివాదం లో జగన్ ను పూర్తి డిఫెన్స్ లో పడేశారు పవన్. జగన్ హయాంలో వైఫల్యాలను గుర్తు చేస్తూనే.. జాతీయ స్థాయిలో చర్చ జరిగే లా సనాతన ధర్మ పరిరక్షణ కోసం గళం ఎత్తారు. ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్షతో మరింత చర్చ జరిగేలా చూశారు. దీంతో వైసిపి ఆత్మ రక్షణలో పడింది.

## ఏపీలోకి జానీవాకర్, ఇంపీరియల్ బ్లూ, బ్లాక్ డాగ్, యాంటిక్విటీ వచ్చేశాయి




ఏపీలో గత ఐదు సంవత్సరాలుగా మద్యం దుకాణాలను వైఎస్ జగన్ ప్రభుత్వమే నిర్వహించింది. ఆ సమయంలో జాతీయంగా, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురాలేదు. స్థానికంగా తయారయ్యే మద్యాన్ని సరఫరా చేయడంతో దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయంటూ మందుబాబులు ఆందోళన చేసేవారు. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో మందుబాబుల పంట పండింది. ఇకనుంచి మద్యం దుకాణాలను ప్రయివేటు వ్యక్తులద్వారానే నిర్వహింపచేయబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఇంపీరియల్ బ్లూ వచ్చేసింది

బ్రాండెడ్ మద్యం ఏపీలో ఇకనుంచి అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికీ ఇంపీరియల్ బ్లూ, మెక్ డొవెల్స్ లాంటి బ్రాండ్లు రాష్ట్రానికి చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న రాయల్ ఛాలెంజ్, జానీవాకర్, వాట్ 69, యాంటిక్విటీ, వోడ్కా, బ్లాక్ డాగ్ లాంటివన్నీ ఏపీలోని మద్యంలో షాపుల్లో విక్రయించనున్నారు. వచ్చేనెల ఒకటోతేదీ నుంచి నూతన మద్యం విధానం తీసుకురాబోతోంది. ఇందులో భాగంగా 10 శాతం మద్యం దుకాణాలను గీత కార్మికులకు కేటాయించనున్నారు. ఎన్నికల ప్రచార సమయంలోనే లిక్కర్ విధానం మారుస్తామని ప్రకటించిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం మద్యం విధానాన్ని సంపూర్ణంగా మార్చేశారు.

రాష్ట్రాల సరిహద్దుల్లో తనిఖీలు

గతంలో బ్రాండెడ్ మద్యం దొరక్క తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు వెళ్లి మరీ మందుబాబులు కొనుగోలు చేసుకొని తెచ్చేవారు. రాష్ట్రాల సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించి వీటిని ఎక్స్ జ్ శాఖ స్వాధీనం చేసుకునేది. ఆయాన రాష్ట్రాలకు సరిహద్దుల్లో నివసించేవారు మాత్రం రోజు ద్విచక్రవాహనాలపై వెళ్లి తమకు కావల్సిన బ్రాండ్లు తెచ్చుకునేవారు. కొంతమంది హైదరాబాద్ నుంచి గుంటూరు రైలు ద్వారా బ్రాండెడ్ మద్యాన్ని సరఫరా చేసేవారు. సికింద్రాబాద్ లో కొందరు వ్యక్తులు ఒక సీటు నెంబరు పేరు గుంటూరులో ఉన్నవారికి చెప్పి ఆ సీటు కింద సరుకు ఉంచేవారు. గుంటూరులో సంబంధిత వ్యక్తులు వచ్చి ఆ సీటుకింద ఉన్న బాక్సులను తీసుకువెళ్లేవారు. ఎవరికీ అనుమానం రాకుండా చేసినప్పటికీ చివరకు దొరికిపోవడంతో కటకటాలపాలయ్యారు. కాగా, గతంలో ఏపీలో నాసిరకం బ్రాండ్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో మందుబాబులు పక్క రాష్ట్రాలకు వెళ్లి అక్రమంగా మద్యం తెచ్చుకునేవారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి ప్రాంతాలకు వెళ్లి ప్రముఖ బ్రాండ్ల లిక్కర్ తెచ్చుకునేవారు. ఇక నుంచి వారికి ఆ ఇబ్బందులు ఉండవు. ప్రముఖ లిక్కర్ బ్రాండ్లు ఏపీలోనే అందుబాటులోకి రానున్నాయి.

## అల్పపీడనం ఎఫెక్ట్.. ఈ ప్రాంతాల్లో కుండపోత వర్షాలు



విశాఖపట్నం: తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. శనివారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ మళ్లీ కీలక ప్రకటన చేసింది. బంగాళాఖాతంలో, తూర్పు-పశ్చిమ గాలి విచ్చిన్నతిలో కేంద్రీకృతమై, మధ్య ట్రోపోస్పియర్ స్థాయిల వరకు ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో.. తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. శనివారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. సోమవారం (సెప్టెంబర్ 23) వాయువ్య మరియు దాని పరిసర పశ్చిమ -మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. వచ్చే మూడు, నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో కొన్ని జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని 29 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి, నాగర్ కర్నూల్, ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమురం భీమ్, మెదక్, మల్కాజ్ గిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరి జిల్లాలో మోస్తరు వర్షం నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. కొన్ని చోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీలో సైతం భారీ వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. సోమవారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వచ్చే మూడు నాలుగు రోజుల పాటు పరిస్థితి ఇలానే ఉంటుందని నిర్ధారించింది. ఆదివారం మన్యం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూగో, పగో, కృష్ణా, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా.. హైదరాబాద్‌ను భారీ వర్షం మరోసారి ముంచెత్తింది. శనివారం సాయంత్రం వేళ పలు ప్రాంతాల్లో గ్యాప్‌లు వారీగా దంచికొట్టిన వానతో నగరం తడిసి ముద్దయింది. హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై మోకాళ్ళ లోతు నీళ్లు పారడంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి.. ఇవాళ కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# తిరుమల లడ్డూ ఆరోపణల మధ్య జగన్ అనూహ్యం



అమరావతి : తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వాడిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చెలరేగుతున్న దుమారం తగ్గట్లేదు. చంద్రబాబు వ్యాఖ్యల అనంతరం చోటు చేసుకుంటోన్న పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తోన్నాయి. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న, సాక్షాత్ శ్రీమహావిష్ణువే కొలువుదీరిన తిరుమలపై, అక్కడి పవిత్రతపై, స్వామివారి లడ్డూ ప్రసాదంపై వివాదం చెలరేగడం అటు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కోట్లాదిమంది హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడం వల్ల అటు జాతీయ మీడియా సైతం దీనికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. ఈ పరిణామాల మధ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామాలన్నింటినీ వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఎనిమిది పేజీలు ఉన్న సుదీర్ఘ లేఖ ఇది. ఇందులో అనేక అంశాలను ప్రస్తావించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ధ్వంసం చేసేలా, ఆలయ ప్రాధాన్యతను తగ్గించేలా చంద్రబాబు వ్యవహరిస్తోన్నారంటూ వైఎస్ జగన్ ఆ లేఖలో పేర్కొన్నారు. శ్రీవారికి ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు ఉన్నారని, ఎంతో సున్నితమైన ఈ అంశాన్ని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోన్నారంటూ విమర్శించారు. 100 రోజుల్లోనే చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయట్లేదని చెప్పారు. ఈ వ్యతిరేకత నుంచి బయటపడటానికి డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరమీదికి తీసుకొచ్చారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇందులో భాగంగానే- తిరుమల, తిరుమల ఆలయం, శ్రీవారి లడ్డూ ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన, కోట్లాదిమంది హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలపై పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని చెప్పారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వాడుతున్నారనే అసత్యాలను ప్రచారం చేస్తోన్నారని, దీనివల్ల ఆలయ పవిత్రతను దెబ్బతీస్తోన్నారని అన్నారు. ల్యాబ్ రిపోర్ట్‌లోని అంశాలను వైఎస్ జగన్.. ఈ లేఖలో వివరించారు. జూన్ 4వ తేదీన రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, జులై 12వ తేదీన నెయ్యి శాంపిల్స్ తీసుకున్నారని, అందులో జంతువుల కొవ్వు కలిసి ఉందంటూ రిపోర్ట్ రావడంతో టీటీడీ దాన్ని లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించలేదని వివరించారు. అయినప్పటికీ- చంద్రబాబు తన అసత్య ప్రచారాలను మాత్రం మానుకోలేదని జగన్ చెప్పారు. శ్రీవేంకటేశ్వరస్వామివారి ప్రసాదాల తయారీలో టీటీడీ దశాబ్దాల కాలంగా నియమ, నిబంధనలను అనుసరిస్తోందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సిఫారసు చేసిన ప్రముఖులను టీటీడీ పాలక మండలిలో సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఇప్పుడున్న టీటీడీ బోర్డులో కూడా కొందరు భారతీయ జనతా పార్టీ నాయకులు ఉన్నారని జగన్ తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించే పాలక మండలి కావడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం ఇందులో నామమాత్రంగా ఉంటుందని, పాలక మండలి భక్తుల ప్రయోజనాల కోసం సొంతంగా నిర్ణయాలను తీసుకుంటుందని చెప్పారు. శ్రీవారి ప్రసాదాల తయారీ కోసం వినియోగించే నెయ్యిని ఇ-టెండరింగ్ ప్రక్రియ ద్వారా సేకరిస్తుంటారని, ప్రతి ఆరు నెలలకోసారి ఈ టెండర్ల ప్రాసెస్‌ను చేపడుతుంటారని జగన్ వివరించారు. తక్కువ ధరను కోట్ చేసిన కాంట్రాక్టర్‌కు నెయ్యిని సరఫరా చేసే బాధ్యతను అప్పగించడం బిడ్డింగ్ నిబంధనల్లో ఉందని అన్నారు.2014- 2019 మధ్యకాలంలో సహా దశాబ్దాల కాలంగా ఇదే ప్రక్రియ కొనసాగుతోందని జగన్ తెలిపారు. నెయ్యి ప్యూరిటీకి సంబంధించిన సర్టిఫికెట్‌ను ప్రతి ట్యాంకర్‌కు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీ అందజేస్తుంటుందని అన్నారు. ఆ తరువాత ప్రతి ట్యాంకర్ నుంచి మూడు శాంపిల్లను టీటీడీ ఆలయం వద్ద సేకరిస్తారని, ఆ టెస్టుల్లో నెయ్యి శుద్ధమైనదేనని తేలిన తరువాత ప్రసాదాల తయారీకి వినియోగిస్తారని మోదీకి వివరించారు వైఎస్ జగన్. ఈ మూడింట్లో ఏ ఒక్క శాంపిల్ కూడా నెగెటివ్‌గా రిపోర్ట్ వస్తే ట్యాంకర్ మొత్తాన్నీ వెనక్కి పంపిస్తారని, ఆ నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించబోరని అన్నారు. 2014-19 మధ్యకాలంలో 15 సార్లు, తమ ప్రభుత్వ హయాంలో అంటే 2019 నుంచి 2024లో 18 సార్లు అలా నెయ్యి ట్యాంకర్లను తిప్పి పంపించినట్లు జగన్ స్పష్టం చేశారు. రెండు నెలల కిందట కూడా ట్యాంకర్లను తిప్పి పంపిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు ఎన్డీడీబీ కాల్ఫ్ రిపోర్ట్ ఆధారంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 2015- 2018 మధ్యకాలంలో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్.. తిరుమలకు నెయ్యి సరఫరాను నిలిపివేసిందని వైఎస్ జగన్ గుర్తు చేశారు. అప్పట్లో ప్రైవేటు సంస్థలే నెయ్యిని టీటీడీకి సరఫరా చేశాయని అన్నారు. అదేవిధంగా తమ ప్రభుత్వ హయాంలోనూ కొన్ని రోజులు కేఎంఎఫ్ నెయ్యిని పంపించలేదని పేర్కొన్నారు. తనకు బాగా అలవాటైన రీతిలో చంద్రబాబు చివరికి తిరుమలను సైతం తన రాజకీయాల కోసం వాడుకుంటోన్నారని, ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్లుగా వ్యవహరించట్లేదని జగన్ ఆరోపించారు. ఈ కీలక పరిస్థితుల్లో దేశం మొత్తం కూడా మీ వైపే చూస్తోందని, చంద్రబాబు ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీయాలని దేశ ప్రజలు కోరుకుంటోన్నారని చెప్పారు.

## తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం..

# త్వరలో బీసీ రాజకీయ పార్టీ



హైదరబాద్ : బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయని, తప్పకుండా పార్టీ పెడతామని రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ పార్టీ ప్రతిపాదన పరిశీలనలో ఉందని, సమయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. ఇవాళ హైదరాబాద్‌లో అఖిలపక్ష, బీసీ కులసంఘాల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, టీ కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌తో పాటు పలువురు బీసీ కులసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. గతంలో 10 మంది బీసీలు పార్టీ పెట్టినా సక్సెస్ కాలేకపోయారని గుర్తుచేశారు. కానీ ఈసారి తాము సరైన సమయం చూసి పార్టీ పెడతామన్నారు. ప్రభుత్వం కులగణన సమగ్రంగా చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో బీసీల పోరాటాన్ని వక్రీకరించారని, ఈ సారి మన రిజర్వేషన్లు సాధించుకోకపోతే రిజర్వేషన్లే లేకుండా చేస్తారని హెచ్చరించారు. రిజర్వేషన్ల పెంపుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు రాజ్యంగ సవరణ కోసం బీజేపీ ప్రభుత్వం దిగి రావాలన్నారు.

భారీ ఉద్యమం రాబోతోంది

కులగణన విషయంలో ప్రభుత్వం జీవో ఇస్తే ఆ జీవోపై వారి తరఫున వాళ్లే మళ్లీ హైకోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని కృష్ణయ్య హెచ్చరించారు. అందువల్ల అలాంటి పరిస్థితే వస్తే ఎలా వ్యవహరించాలనే విషయాన్ని ముందుచూపుతో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్లోని లోకల్ బాడీ ఎన్నికలపై సుప్రీంకోర్టులో కేసు నమోదైతే అన్ని కేసుల్లో బీసీలకు వ్యతిరేకమైన తీర్పే ఇచ్చారని చెప్పారు. తెలంగాణలోనూ ఇటువంటి ప్రమాదం ఉందని, అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. అవసరం అయితే రాష్ట్రంలో బంద్ నిర్వహిస్తామన్నారు. ఓ భారీ ఉద్యమం వస్తే తప్ప రిజర్వేషన్లు సాధ్యం కావన్నారు. గతంలో మండల్ కమిషన్ సమయంలోనూ 25శాతం మేర రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టివేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు పెట్టిందని గుర్తుచేశారు. 2004లో బీసీ ఉద్యమం రావాల్సి ఉన్నా తెలంగాణ ఉద్యమంతో వెనక్కి వెళ్లిందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్ల కోసం పెద్ద ఉద్యమమే రాబోతున్నదని.. ఆ సెగ కేంద్ర ప్రభుత్వం వరకు తాకబోతున్నదన్నారు. ఒక్కరోజులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చిన కేంద్రం బడుగుబలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని సవరించలేదా? అని ప్రశ్నించారు. బిడ్డా.. మీరే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి పదవులు అనుభవిస్తూ బీసీలను ఓటర్లుగా మాత్రమే చూస్తారా? అని మండిపడ్డారు.

## తెలంగాణలో ఏపీ సెటిలర్స్ ఫ్రంట్..

# దీని తెరవెనుక ఉన్నదెవరో?




హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమం తీవ్రంగా సాగుతున్న సమయం లో ప్రధాన చర్చంతా హైదరాబాద్ మీదనే నడిచేది. తమిళనాడు నుంచి విడిపోయిన సందర్భంలో మద్రాస్ ను.. ఆపై ఉమ్మడి ఏపీ కోసం కర్నూలు రాజధానిని వదులుకున్నామని.. మన రాజధాని అని భావించి హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టామని ఇక్కడ సెటిలయిన, వ్యాపారాలు చేస్తున్న వారి తరఫున సీమాంధ్ర నాయకులు వాదించేవారు. ఇందులో ప్రజల కంటే సీమాంధ్ర నాయకుల ఆందోళనే ఎక్కువగా కనిపించేంది. మరోవైపు తెలంగాణ ప్రకటన జరిగాక కూడా అనేక అనుమానాలు, ఆందోళనలు. ఇక తెలంగాణ ప్రజల వాదన వేరేలా ఉండేది. ఉమ్మడి ఏపీ ఆవిర్భావం కంటే ముందే హైదరాబాద్ డెవలప్ అయిందని.. 400 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ నగరం ప్రత్యేకంగా ఎవరి ప్రమేయమూ లేకున్నా మరింత డెవలప్ అవుతుందని వ్యాఖ్యానించేవారు. హైదరాబాద్ పైనే పీటముడి ఉమ్మడి ఏపీ విభజన సందర్భంలో మిగతా తెలంగాణ వ్యాప్తంగా ఇబ్బంది లేకున్నా.. హైదరాబాద్ పైనే పీటముడి పడింది. అప్పటి రాజకీయ నాయకులు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టినవారి ప్రయోజనాలను స్టేక్ హోల్డర్స్ అంటూ తెరపైకి తెచ్చారు. అయితే, హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా 2014 నాటికి తెలంగాణ సాకారమైంది. ఈ గడువు ఈ ఏడాది జూన్ 2తో ముగిసింది. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ లో సెటిలయిన సీమాంధ్రుల విషయమై తీవ్ర చర్చ జరిగింది. ఈ పదేళ్లలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ రాలేదు. కాగా, తెలంగాణ ఉద్యమ సమయంలోనే సీమాంధ్రుల పరిరక్షణ కంటూ కొన్ని సంఘాలు వెలిశాయి. తమ గొంతులు వినిపించాయి. చివరకు అంతా ప్రశాంశంగా ముగిసింది. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు తీరి.. దాదాపు పదేళ్లు బీ(టీ)ఆర్ఎస్ అధికారం ముగిసిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేతికి పగ్గాలు వచ్చాయి. బీఆర్ఎస్ తెలంగాణలో తొలిసారిగా ప్రతిపక్షంలోకి వెళ్లింది. ఇక ఇటీవలి పరిణామాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గాంధీ ఆంధ్రా వ్యక్తి అని అక్కడికే పంపిస్తామంటూ కౌశిక్ మాట్లాడారు. దీంతో బీఆర్ఎస్ మరోసారి తమ సెంటిమెంట్ ఆయుధమైన తెలంగాణవాదాన్ని ఎంచుకుంటోందా? అనే చర్చ మొదలైంది. ఇదే సమయంలో ఓ కీలక ప్రకటన కనిపించింది. తెలంగాణ ఏపీ సెటిలర్స్ ఫ్రంట్ అంటూ ఇటీవల ప్రధాన మీడియాలో ఓ ప్రకటన కనిపిస్తోంది. దీనికి అడుసుమిల్లి కల్యాణ్ ప్రెసిడెంట్ గా ప్రకటనలో ఉంది. తెలంగాణలో ఏపీ సెటిలర్ల గొంతుక అనేది వీరి ఉద్దేశం. తెలంగాణలో ఉన్న ఏపీ సెటిలర్స్ కుటుంబసభ్యులందరికీ ఫ్రంట్ ఆవిర్భావ శుభాకాంక్షలను తెలుపుతున్నారు. వాస్తవానికి తెలంగాణ, ఏపీ వాదనలు సమసి అంతా ప్రశాంతంగా ఉంది. తెలుపుతున్న రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య కూడా స్నేహపూర్వక సంబంధాలే ఉన్నాయి. ఇలాంటి సమయంలో కౌశిక్ రెడ్డి రాయి వేశారు. దీంతోనే తెలంగాణలో ఏపీ సెటిలర్స్ ఫ్రంట్ ఉనికిలోకి వచ్చిందా? అనే అభిప్రాయం వినిపిస్తోంది. బీఆర్ఎస్ భవిష్యత్ లో మళ్లీ తెలంగాణ వాదం వినిపిస్తే దానికి కౌంటర్ గా ఈ ఫ్రంట్ ను ముందుకుతెచ్చే ఉద్దేశం ఉందా? అనే ఊహాగానాలు వస్తున్నాయి. మరి దీని తెరవెనుక ఉన్నదెవరో?

శుభోదయ

సోమవారం - 23 - సెప్టెంబర్- 2024




# దేవర రిలీజ్ ట్రైలర్.. సముద్రం మీద ఒక దేవర



ఆర్ఆర్ఆర్ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న దేవర పార్ట్-1పై ఎలాంటి అంచనాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఆ సినిమా కోసం వేయి కళ్లతో ఫ్యాన్స్ తో పాటు వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు. మూవీలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మరో బీటౌన్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ విలన్ గా సందడి చేయనున్నారు. మరికొద్ది రోజుల్లో దేవర రిలీజ్ కానుండడంతో మేకర్స్ పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేపడుతున్నారు. వేరే లెవెల్ లో బజ్ క్రియేట్ చేస్తున్నారు. పక్కా ప్లాన్ తో అదిరిపోయే పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే మూడు సాంగ్స్ ను విడుదల చేయగా.. అన్నీ కూడా చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ఇటీవల సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అని అంతా ఫిక్స్ అయ్యారు. ఇప్పుడు మూవీపై అంచనాలు.. ఆకాశాన్ని తాకేలా రిలీజ్ ట్రైలర్ ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. పవర్ ఫుల్ డైలాగ్స్ తోపాటు అబ్బురపరిచే యాక్షన్ సీన్స్ తో కొత్త ట్రైలర్ సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. ఫ్యాన్స్ ఏది కోరుకున్నారో.. అంతకు మించి పోయేలా ట్రీట్ ఇచ్చారు మేకర్స్. మూవీ కచ్చితంగా చూడాలనే విధంగా రిలీజ్ ట్రైలర్ ను కట్ చేశారు. 'నిన్న రేత్రి ఓ పీడకల వచ్చుండాది జోగుళ.. సంద్రం ఎరుపెక్కి నిజంగా ఎర్ర సముద్రం అయినట్లు, అది నా చేతుల మీద అయినట్లు కనిపించుండాది' అంటూ ఎన్టీఆర్ గంభీరమైన వాయిస్ తో ట్రైలర్ ప్రారంభమైంది. 'భయం పోవాలంటే దేవుడి కథ ఇనాలా...భయమంటే ఏంటో తెలియాలంటే దేవర కథ ఇనాలా.. సముద్రం మీద ఒక దేవర ఉన్నాడు చాలు..' అన్న డైలాగ్స్ ఇంట్రెస్ట్ పెంచేశాయి. ట్రైలర్ చివర్లో మేకర్స్ చూపించిన తారక్ డ్యాన్స్, యాక్షన్ సీన్స్ అదిరిపోయాయి. విజువల్స్ తోపాటు సముద్రం బ్యాక్ డ్రాప్ లో వచ్చిన సీన్స్ ఆకట్టుకున్నాయి. అనిరుధ్ రవిచందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మెయిన్ అసెట్ గా మారింది. జాన్వీ కపూర్ తన లుక్స్ తో ఎట్రాక్ట్ చేసింది. కొరటాల శివ మార్క్ క్లియర్ గా కనిపించింది. సినిమాలో ఎన్టీఆర్ నట విశ్వరూపం చూడనున్నామని మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మరి సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ కానున్న మూవీ ఎలా ఉంటుందో చూడాలి.

# రష్మికలో ఈ కొత్త కోణం చూశారా?



పుష్పలో శ్రీవల్లిని, గీత గోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్ ని మర్చిపోవడం కూడా కుదరదు. ఇదిగో అందుకు ఎగ్జాంపుల్ ఈ కొత్త ట్రెండీ లుక్. కావాలంటే మీరే చూడండి. రష్మికను ఇలా కొత్తగా ట్రెండీగా చూడడం ఇదే మొదటి సారి కాకపోవచ్చు.. కానీ ఈసారి తనలో రెబలిజం హద్దుమీరింది. పాశ్చాత్యధోరణి పరాకాష్టలో కనిపిస్తోంది. అయితే దీనికి కారణం లేకపోలేదు. అది డిజైన్ చేసింది పాశ్చాత్య డిజైనర్ కాబట్టి.. అందుకు సంబం ధించిన మూలాలు ఈ డిజైనర్ డ్రెస్ లో ఉన్నాయి. రష్మిక మందన్న మిల న్లో ప్రజలకు మత్తెక్కిస్తోంది. అక్కడ ఫ్యాషన్ ఈవెంట్లలో ఈ భామ చాలా సరదాగా గడుపుతోంది. శనివారం మిలన్ ఫ్యాషన్ వీక్ ఆఫ్టర్ పార్టీకి రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక ధరించిన స్పెషల్ డ్రెస్ ఈవెంట్ కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరిలోను రష్మిక షో స్టాపర్ గా నిలిచింది. ఇంతకీ దీనిని డిజైన్ చేసినది ఎవరు? అంటే రష్మికతో పాటు ఫోటోల్లో కనిపించిన ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ %-%డోనాటెల్లా వెర్సాస్%-%. వెర్సాస్ ప్రస్తుత చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అయిన డోనాటెల్లా, రష్మిక సహా ప్రపంచం నలుమూలల నుండి ప్రముఖులు ఈ ఆఫ్టర్ పార్టీలో పాల్గొనగా..స్పాట్ లో రష్మిక హైలైట్ అయింది. రష్మిక అద్భుతమైన ఐవరీ బ్లేజర్ డ్రెస్, గ్లామ్ మేకప్‌లో కనిపించింది. డోనాటెల్లా తన ప్రక్కనే ఉండి నవ్వుతూ పోజులిచ్చింది. షేర్ అయిన ఫోటోల రంగులరాట్నంలో హ్యూంజిన్, నార్మానీ, జిగి హడిద్, గియాకోమో జార్జియో, బీట్రైస్ వెండ్రామిన్, నవా మౌ , డెనిస్ కాపెజ్జా, జీన్ గల్లాఘర్ లాంటి ప్రముఖులు ఉన్నారు. డోనాటెల్లా టైమ్‌లైన్‌లో రష్మిక పోస్ట్ ని చూసి దక్షిణాది సినీప్రియులు సంతోషించారు. %--%నేను ఆమెకు అభిమానిని కాదు కానీ తన గురించి చాలా గర్వపడుతున్నాను. ఆమె ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చింది. మోడలింగ్ చేసింది.. సినిమాల్లో నటించడానికి ప్రయత్నించింది. చాలా అనవసరమైన ద్వేషాన్ని ఎదుర్కొంది. కానీ ఆమె పట్టించుకోలేదు. చాలా భాషలు నేర్చుకుంది. నటనలో కష్టపడి ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగింది. అన్నింటికీ తన కష్టమే కారణం. ఆమె సాధించడానికి ఇంకా చాలా మంచి విషయాలు ఉన్నాయని అనుకుంటున్నాను. నేను ఆమెకు మంచి జరగాలని కోరుకుంటున్నాను.. అని రెడ్డిట్‌లో ఒక వ్యక్తి రాశాడు. ఈ అమ్మాయికి ఆకాశమే హద్దు%ొ%అని ఒకరు రాసారు. కొరియన్ల మధ్య భారతీయతను రష్మిక ఆవిష్కరించిందని ఒకరు ప్రశంసించారు. రష్మిక రెబలిజం హద్దు మీరుతోంది అంటూ ఒక ఫ్యాషన్ ప్రియుడు సరదాగా వ్యాఖ్యానించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... విక్కీ కౌశల్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చారిత్రాత్మక చిత్రం %-%ఛావా%-%లో రష్మిక కనిపించనుంది. తదుపరి ధనుష్- నాగార్జున అక్కినేనితో కలిసి %-%కుబేర%-%లోను కనిపించనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ లో ధీక్షిత్ శెట్టితో స్క్రీన్‌ను పంచుకుంటుంది. డిసెంబరు 6న థియేటర్లలో విడుదల కానున్న %-%పుష్ప: ది రూల్%-% సినిమా కోసం అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# మమ్మీ అయినా డోంట్ కేర్.. రివీలింగ్ బ్లౌజ్‌లో చెలరేగిన శ్రీయ!

గత కొంతకాలంగా శ్రీయ కోశ్చీవ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాతా ఈ భామ హద్దులు చెరిపేసి చెలరేగిపోతోంది. భర్త కోశ్చీవ్ తో పబ్లిక్ లోనే హగ్గులు, కిస్సులతో రెచ్చిపోతున్న శ్రీయ, ఫోటోషూట్ల విషయంలో దుమ్ము దులిపేస్తోంది. ఇలా అయితే లాభం లేదు. నేటితరంతో పోటీపడాలంటే తాడో పేడో తేల్చాల్సిందే అన్నట్టుగా ఉంది శ్రీయ వ్యవహారం. తాజాగా శ్రీయ మరోసారి తనదైన శైలిలో ఫోటోషూట్ లో రివీలింగ్ డ్రెస్ లో చెలరేగిపోవడం హాట్ టాపిక్ గా మారింది. శ్రీయ బ్లౌజ్ ఊహించిన దానికంటే స్పైసీగా డిజైన్ చేయడం ఇక్కడ గమనించదగినది. ఇది రొటీన్ కి భిన్నంగా తన ఇన్నర్ అందాలను ఒక రేంజులో ఎలివేట్ చేస్తోంది. సీనియర్ బ్యూటీ తగ్గేదేలే అన్నట్టుగా చెలరేగిపోయింది. శ్రియా శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యంత పాపులర్ నటీమణులలో ఒకరిగా వెలుగుతోంది. పెళ్లి తర్వాతా ఈ భామ షైన్ అవుతున్న తీరు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. శ్రీయ కంటే చాలా ఆలస్యంగా వచ్చి కనుమరుగైన చాలా మంది భామలతో పోలిస్తే ఇప్పటికీ అదే గ్లామర్ తో దుమ్ము రేపుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా శ్రియా శరణ్ తనను తాను ఆవిష్కరించుకుంటున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే SIIMA బిజినెస్ అవార్డ్ నైట్ ఈవెంట్‌కు హాజరైనప్పుడు గుబులు రేపే లుక్ తో కనిపించింది. ఇంతలోనే ఇప్పుడు టూమచ్ రివీలింగ్ డ్రెస్ లో దుమారం రేపింది. దీనికి ఒక నెటిజన్ స్పందిస్తూ %-%మిరుమిట్లుగొలిపే అందం%-% అని ప్రశంసించారు. శ్రియా శరణ్ చివరిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రీమియర్ అయిన హిందీ సిరీస్ %-%షోటైమ్%-%లో కనిపించింది. మిహిర్ దేశాయ్ - అర్చిత్ కుమార్ దీనికి దర్శకత్వం వహించారు. తారాగణంలో నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ వంటి పేర్లు ఉన్నాయి. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోమెన్ మిశ్రా , మిహిర్ దేశాయ్ ఈ షోను నిర్మించగా, ఆనంద్ భాస్కర్ సంగీతం అందించారు. తదుపరి తన ప్రాజెక్టుల గురించి ప్రకటించాల్సి ఉంది.



# చీరందంలో శోభిత.. ఎంత అందంగా అంటే?





తెలుగు అమ్మాయి శోభితా ధూళిపాళ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మంది తెలుగు హీరోయిన్లు ఉన్నా శోభిత మాత్రం టాలీవుడ్ ని దాటి బాలీవుడ్ కి దూసుకెళ్లిన నటి. ట్రెండ్ కి తగ్గట్టు తనని తాను మౌల్డ్ చేసుకుంటూ నార్త్ బ్యూటీలకు ఏమాత్రం తక్కువ కాదని ప్రూవ్ చేస్తుంది. ఆ రకంగా ట్రెండ్ ని ఫాలో అవుతుంది కాబట్టే ఆ రేంజ్ లో ఫాలోయింగ్ దక్కించుకుంది. అందుకే ఇప్పుడు అక్కినేని నాగచైతన్యని ప్రేమ వివాహం చేసుకుంటుంది. శోభిత పుట్టింది తెనాలి అయినా! పెరిగింది అంతా విశాఖ పట్టణంలోనే. చిన్న నాటి నుంచి నార్త్ కల్చర్ కి అలవాటు పడిన బ్యూటీ. మోడ్రన్ కల్చర్ లోనే ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఆమె ఆలంకరణ..దుస్తులు ఎంపిక ప్రతీది నార్త్ బ్యూటీని తలపిస్తుంది. తెలుగు సంప్రదాయంలో కనిపించడం అన్నది చాలా రేర్. వీలైనంత వరకూ ఆల్ట్రా మోడ్రన్ దుస్తుల్లో కనిపించడానికే ఎక్కువగా ఇష్టపడుతుంది. మరి ఇది చైతన్య తెచ్చిన మార్పా? తనలో కలిగిన మార్పా? అన్నది తెలియదు గానీ..తాజాగా శోభిత సంప్రదాయ చీరందంలో తళుక్కున మెరిసింది. ఇదిగో ఇక్కడిలా క్రీమ్ సారీ మ్యాచింగ్ బ్లౌజ్ లో ఎంతో అందంగా కనిపిస్తుంది. డిజైనర్ చెవులీలు...చేతికి మ్యా ఎంపిక చేసుకున్నచింగ్ యాక్సరసీస్...మ్యాకప్ ఇతర అలంకరణ ప్రతీది శోభితని ఎంతో అందంగా తీర్చి దిద్దాయి. నుదిటిన ఎరుపు వర్ణం చిన్న బొట్టు మరింత ఆకర్షణీయంగా ఉంది. అన్నిక్లోజప్ షాట్స్ లోనూ వివిధ భంగిమల్లో శోభిత ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక శోభిక కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. క్రేజీ ప్రాజెక్ట్ ల్లో అవకాశాలు అందుకుంటుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296